ప్రజాశక్తి

శనివారం 1 జులై 2023 8 + 8 పేజీలు

తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

ట్రూ అప్ ఛార్జీలు ఉపసంహరించాలి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వామపక్షాల ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం, కాకినాడ, తాళ్లరేవు, నిడదవోలు

సర్దుబాటు ఛార్జీలపై వామపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. వెంటనే సర్దుబాటు ఛార్జీలను ఉపసంహరించాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తగా ధర్నాలు చేశాయి. స్మార్ట్ మీటర్ల ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశాయి.

రాజమహేంద్రవరంలో వై.జంక్షన్ వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. కాకినాడలో ఎలక్ట్రికల్ డిఇ కార్యాలయం వద్ద, తాళ్లరేవు సబ్‌స్టేషన్ వద్ద ధర్నాలను నిర్వహించారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి కె.రాంబాబు, న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో కరెంట్ బిల్లు చుడగానే ప్రజలు షాక్‌కు గురవుతున్నారన్నారు. ఇప్పటికే స్లాబులు మార్చి భారం మోపారని, ఇప్పుడు ప్రజల కళ్లుగప్పి ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. తాజాగా వచ్చే నాలుగేళ్లలో రూ. 31 వేల కోట్ల భారం ప్రజలపై మోపనున్నారని తెలిపారు. ఈ మే నెల బిల్లులో 2014లో వాడుకున్న కరెంటుకు మళ్లీ యూనిట్‌కు 20 పైసలు, 2021 మే నెలలో వాడిన విద్యుత్‌కు యూనిట్‌కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంట్ యూనిట్‌కు 40 పైసలు కలిపి కరిపి మొత్తం 80 పైసలు చొప్పున భారం మోపారన్నారు. విద్యుత్ రంగాన్ని అదాని కంపెనీలకు కట్టబెడుతున్నారన్నారు. రాష్ట్రంలో 30 ఏళ్లపాటు వ్యవసాయానికి అవసరమయ్యే విద్యుత్ ఉత్పత్తిని చేసేందుకు అదానీతో ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడం ద్వారా మోడీ, జగన్‌లు జేబులు నింపుకుంటున్నారన్నారు. ట్రూ అఫ్ ఛార్జీల భారాన్ని, విద్యుత సంస్కరణల చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రత్తిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, నాయకులు ఎస్ఎస్.మూర్తి, బి.పూర్ణిమరాజు, పోలిన. వెంకటేశ్వరావు, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, రాజా, రాంబాబు, సిపిఐ నగర కార్యదర్శి కొండలరావు, నాయకులు నల్లా. రామారావు, రామకృష్ణ, ఇఫ్టూ రాష్ట్ర నాయకులు కె.జోజి, పిడిఎస్‌యు జిల్లా నాయకులు కె.భానుప్రసాద్, పిడిఎస్‌యు పట్టణ కార్యదర్శి ధర్మేష్ బాబు, పిఒడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు పి.విజయ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో జరిగిన ధర్నాలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, జిల్లా నాయకులు దువ్వా శేషబాబ్జి, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఎ.అర్జునరావు, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జె.వెంకటేశ్వర్లు, ఆర్‌పిఐ రాష్ట్ర నాయకులు ఎ.రామేశ్వరరావు మాట్లాడారు. విద్యుత్ భారాలతో పేద, మధ్య తరగతి ప్రజలు అల్లాడుతున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు ఎవరిని ఉద్ధరించడానికి పెడుతున్నారని ప్రశ్నించారు. అదానీ, షిర్డీ సాయి కంపెనీలు కోసం ప్రజలను దోచుకుంటారా అని ప్రశ్నించారు. ఈ నిర్ణయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని, లేకుంటే భవిష్యత్తులో మరో విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఇలాంటి భారాలు వేసిన గత 2లో..

మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత 7లో

దళితుల శ్మశానం అభివృద్ధికి వినతి 6లో

సమస్యలు పరిష్కారించాలి

అంగన్‌వాడీల పోరు యాత్రలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బేబిరాణి, సుబ్బరావమ్మ.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.బేబిరాణి, సుబ్బరావమ్మ హెచ్చరించారు. అంగన్‌వాడీల పోరుయాత్ర ముగింపు సభలో వారు మాట్లాడారు. 8లో

తిరుమలాయపాలెంలో పీస్ కమిటీ

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని తిరుమలయపాలెం ఘటన నేపథ్యంలో పీస్ కమిటీ సభ్యులు శుక్రవారం గ్రామాన్ని సందర్శించారు. ఆర్‌డిఒ చైత్రవర్షిణి, రాజమహేంద్రవరం నార్త్ జోన్ డిఎస్‌పి కడలి వెంకటేశ్వరరావు, సెంట్రల్ జోన్ డీఎస్‌పి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, సిఐ ఉమామహేశ్వరరావు, ఎస్ఐ శివనాగబాబు, తహశీల్దార్ డి.సుగుణ ఈ బృందంలో ఉన్నారు. ఈ సందర్భంగా కౌలు రైతులు, రైతులు, కిరాణా షాపులు, మెడికల్ షాపుల యజమానులు, పాస్టర్లను, ఇతర వ్యాపారులతో సమావేశమయ్యారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకఉన్నారు. అనంతరం ఎస్‌సి కాలనీలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఘటనపై ఆరా తీశారు. సామాజిక బహిష్కరణ చేసినట్లు నిరూపణ జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నరు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో వివరాలు సేకరిస్తున్న పీస్ కమిటీ సభ్యులు

లోకేష్ పాదయాత్రకు సంఘీభావం

ఆలమూరు : నెల్లూరు జిల్లా, గూడూరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. దీంతో ఈ పాదయాత్రలో యువనేత నారా లోకేష్ తో పాటు మండలంలోని మోదుకూరు టిడిపి నాయకులు చుంద్రు శ్రీనివాస్, రాయుడు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్‌ను కలిసి యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మోదుకూరులో విలేకరులతో వారు మాట్లాడారు. **అమలాపురం రూరల్** గూడూరు నియోజకవర్గం లో యువగళం పాదయాత్రలో లోకేష్ తొ పాటు టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ 3వ రోజు శుక్రవారం పాల్గొన్నారు.

'పాలవెల్లువ'తో అదనపు ఆదాయం

రామచంద్రపురం : జగనన్న పాలవెల్లువ ద్వారా పాడి రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుంది అని వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని దాసరపాడు లో రైతు భరోసా కేంద్రం వద్ద జగనన్న పాల వెల్లువ కార్యక్రమం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. త్వరలో అమూల్ పాల డైరీ ఏర్పాటు చేసి రైతులు ఎక్కువ ధర లభించేలా ఏర్పాట్లు చేస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం పాడి రైతుల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఎంపిడిఒ సెలాట్ రాజ్, మండల పశువైద్యాధికారి ఎం.కష్ణార్జున, గ్రామ కార్యదర్శి విఆర్ఒ పాడిరైతులు, గ్రామస్తులుపాల్గొన్నారు.

అంబాజీపేటలో స్టాంప్ కౌంటర్ ప్రారంభం

అంబాజీపేట : అంబాజీపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం స్టాంప్ కౌంటర్ ను సబ్ రిజిస్ట్రార్ పి.శారదా కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామన్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో పనిచేసే ఇ కౌంటర్ ద్వారా ఆన్లైన్ నాన్ జ్యుడీషియల్ ఇ స్టాంపులు పొందవచ్చు అన్నారు. ఆస్తులు కొనుగోలు, విక్రయాలు, లావాదీవీలు పూర్తి చేయడానికి ఆన్లైన్లో చెల్లింపులు చేయా లన్నారు. కార్యక్రమంలో విఎల్‌విఎన్.ప్రకాష్ రావు, సీనియర్ అసిస్టెంట్ మంచికంటి సుబ్బారావు, అసిస్టెంట్ నూకరత్నం, యల్.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ట్రూఅప్ ఛార్జీలు ఉపసంహరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. పది వేల కోట్ల భారాలు వేస్తున్న జగన్‌ను ప్రజలు ఇరవై ఏళ్ల ఇంట్లో కూర్చో పెడతారని హెచ్చరించారు. మోడీ మాయలో పడి జగన్ తన గొయ్యి తానే తవ్వుకుంటున్నారని పేర్కొన్నారు. కేంద్రం ఆదేశాలను తు.చ తప్పకుండా జగన్మోహన్ పాటిస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం తెచ్చే విషమ షరతులను జగన్ ఆచరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పలివెల వీరబాబు, సిహెచ్. రమణి, కె.సత్తిరాజు, సిహెచ్. రాజ్ కుమార్, కె.వీరబాబు, సిహెచ్.పద్మ, మలకా రమణ, ఎం.రమణ, అజయ్‌కుమార్, సిపిఐ నాయకులు తోకల ప్రసాద్, పి.ఎస్.నారాయణ, పెదిరెడ్ల సత్యనారాయణ, లిబరేషన్ నాయకులు గొడుగు సత్యనారాయణ, సిహెచ్.నాగేశ్వరరావు, ఎం.లచ్చిబాబు, న్యూ డెమోక్రసీ నాయకులు ఎం.రాజు పాల్గొన్నారు.

తాళ్ళరేవు సబ్ స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం నాయకులు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడారు. ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు చార్జీల పేరుతో మూడు పోట్లు పొడిచిందన్నారు. రానున్న కాలంలో స్మార్ట్ మీటర్లు పెట్టి సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపడానికి ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలన్నార. ఈ కార్యక్రమంలో వి.రాజబాబు, డి.అదృష్టదీపుడు, ఎన్.త్రిమూర్తులు, ఎ.బాబూరావు, వి.ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు జువ్వల రాంబాబు మాట్లాడారు. మోడీ ప్రభుత్వం ఆదేశాలకు లొంగిపోయిన జగన్ ప్రభుత్వం ప్రతినెలా ఏదోరూపంలో ప్రజలపై భారం మోపుతుదంన్నారు. ట్రూఅప్ ఛార్జీలు అందులో భాగమేనన్నారు. కేంరద, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గారపాటి ప్రసన్నకృష్ణ, దిడ్ల సత్యనారాయణ, సారిక శ్రీను, నరేంద్ర, శ్యామ్, పండు, ఏసు, రవి తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన పెట్టుబడి.. ఆదాయం మొక్కుబడి..

- ఏటా పెరుగుతున్న పెట్టుబడి
- సకాలంలో అందని రుణాలు, ధాన్యం సొమ్ము
- కౌలు రైతులకు మిగిలేది కష్టమే

ప్రజాశక్తి-రాజోలు

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీ అవుతున్నారు. అయితే పెట్టుబడులు విషయానికొచ్చేసరికి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గతంతో పోల్చితే అన్ని ధరలూ పెరగడమే కారణం. రెండేళ్ల క్రితం కొన్న అవే రకం ఎరువులు, విత్తనాలు ధరలు ఆకాశాన్నంటాయి. కూలీ రేట్లు అమాంతం పెరిగిపోవడంతో రైతు వ్యవసాయం చేసేందుకు వెనుకడుగు వేస్తున్నాడు. ఇంత ఖర్చు పెట్టి సాగు చేసినా పంట చేతికి వస్తుందన్న సమయంలో చీడ పీడలు, ప్రకృతి వైపరీత్యాలు వల్ల ఎంతో మంది రైతులు నష్టపోయారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఆయకట్టు దిగువన ఉన్న సముద్ర తీరంలోనే కాకుండా ఎగువన ఉన్న బ్యారేజ్ సమీపంలోని పంట పొలా లు సైతం ముంపు బారిన పడుతున్నాయి. ఈ ఏడాది జిల్లాలో 1,83,000 ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరుగుతుందని అంచనా.

రెట్టింపైన పెట్టుబడులు

రెండు సంవత్సరాలు క్రితం ఒక ఎకరం పొలంలో వరిసాగు చెయ్యాలంటే రూ.20 వేల నుంచి రూ.22వేల వరకు పెట్టుబడులు పెట్టేవారు. ప్రస్తుతం ఎరువుల ధరలు, ట్రాక్టర్ అద్దెలు, పురుగు మందులు ధరలు, కూలీలకు ఇచ్చే కూలిరేట్లు పెరగడం వల్ల ఒక ఎకరా వరిసాగుకు రూ.29 వేల నుంచి రూ.30 వేల వరకూ వెచ్చించాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. ఎకరం పొలంలో వరి పంట బాగా పండితే 22 క్వింటాలు ధాన్యం దిగు బడులు వస్తాయి. ప్రభుత్వం ఆదేశాలు మేరకు మిల్లర్లు ధాన్యం గ్రేడింగ్ నిర్ణయించి ధర నిర్ణయిస్తారు.

నారుమళ్లు వేసిన దృశ్యం

కౌలు రైతులకు మిగిలేది ఏమిటి..?

ఇక జిల్లాలో 75 శాతం మంది కౌలు రైతులే వాస్తవ సాగుదారులుగా ఉన్నారు. ఇప్పుడు పెరిగిన ధరలు వారిని ఆందోళనకు గురి చేస్తున్నాయి. పంట పండించినా మిగిలేది ఏమీ కనబడటం లేదని కౌలురైతులు వాపోతున్నారు. కౌలు రైతులు పంటకు సరాసరిన 15 బస్తాలు కౌలు కింద ఇవ్వాల్సి వస్తుంది. దిగుబడులు ఆశాజనకంగా లేక పోవటంతో కౌలు ఖర్చులు తీసివేస్తే ఎకరాకు వచ్చే ఆదాయం రూ.21వేల నుంచి రూ.28 వేల వరకు మాత్రమే ఉండగా పెట్టుబడులు మాత్రం రూ.35 వేల వరకు అవుతోందనే భావన కౌలు రైతుల్లో కనిపిస్తోంది.

సాగు ఖర్చులు ఇలా..

ఒక ఎకరా సాగుచేసేందుకు సార్వాకు దాదాపు రూ.38,700 దాకా ఖర్చులు అవుతాయి. దాళ్వాకు అయితే రూ.10వేలుఅదనం. ఆకుమడి, విత్తనాలు, ఎరువులకు రూ.1500, దమ్ముకి రూ.3600, లంకల బాగుచేతకి రూ.1000, ఊడ్పులు, ఆకుతీతకు రూ.4700, కలుపుమందు చల్లినందుకు కూలీ రూ.1200, కలుపుతీతకు, గడ్డికోతకి రూ.1000, ఎరువులు రెండు ధపాలకు రూ.5000, చిరుపొట్టదశల్లో పొటాష్, గుళికలకు రూ.1200, పురుగుమందు స్ప్రేయర్లు, నాలుగుసార్లకు రూ.11 వేలు, ఎలుకల నివారణకు రూ.500, కోతమిషన్, ట్రాక్టర్‌కు రూ.6వేలు, ధాన్యం ఆరబోత, పట్టుబడికి రూ.2వేలతో కలిపి రూ.38,700 అవుతుందని జిల్లా కౌలు రైతు సంఘాలు అంచనా వేశాయి. రెండు పంటలకు కలిపి మొత్తం రూ.87,400 వరకు ఖర్చులు అవుతాయని అంచనా వేశారు. ఇక కౌలు రెండు పంటలకు మెట్ట ప్రాంతంలో రూ.35 వేలు వరకు, డెల్టా ప్రాంతంలో ఇంకా ఎక్కువగా ఉంటుంది. పంట పొలాలలో దమ్ము చేసిన అనంతరం పొలాన్ని చదును చేసే ఖర్చులు కూడా పెరిగాయి. నారు వేసేందుకు, తీసేం దుకు అయ్యే ఖర్చులు కూడా పెరిగాయి. ఇలా ఖర్చులు పెరుగుతున్నా వీటికి తగ్గట్టుగా పంటలకు గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉండటంతో ఆదాయం అంతంత మాత్రంగానే లభిస్తోంది.

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి-ఆలమూరు

పంపిణీ చేస్తున్న సూర్యారావుపేట సర్పంచ్ తదితరులు

ఒఎన్‌జిసి అనుబంధం సిఎస్ఆర్, కేజీ-పీజీ బేసిన్ లకు సంబంధించి చెన్నై, రాజమహేంద్రవరం కార్యా లయాల వారి సహకారంతో సంగీత శ్రీవిద్యా, వైద్య విమేన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సూర్యారావుపేట, ఆలమూరు గ్రామాలకు చెందిన 40 మంది మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లను శుక్రవారం అందజేశారు. సూర్యారావుపేట సర్పంచ్ చింతపల్లి వెంకటలక్ష్మి, వైసిపి నేత చింతపల్లి నాగేశ్వరరావు సమక్షంలో స్థానిక కమ్యూనిటీ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీత శ్రీవిద్య, వైద్య విమెన్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ వి.ప్రసాదం మాట్లాడుతూ ముందుగా మహిళలకు ఉచితంగా 2నెలలు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చామని అన్నారు. అలాగే వారి ఆర్థిక పురోగతి మెరుగుదలకు ఒఎన్‌జిసి సౌజన్యంతో ఉచితంగా మిషన్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఒఎన్‌జిసి చీఫ్ జనరల్ మేనేజర్ భూగర్భ నిపుణులు పివిఎస్.ప్రసాద్, చెన్నై ఇంఛార్జ్ జంటి లక్ష్మణన్, రాజమహేంద్రవరం కోఆర్డినేటర్ వి.శ్రీనివాస్, వైసిపి నేతలు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

ప్రజాశక్తి-ఆలమూరు

పట్టాల పంపిణీని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎజగ్గిరెడ్డి

పేదలకు సొంతిల్లు ఉండాలనేదే సిఎం జగన్ లక్ష్యమని కొత్తపేట శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. పెదపళ్లలో సర్పంచ్ ఏడిద సత్యశ్రీ, మాజీ ఎంపిటిసి సభ్యుడు మెహర్ ప్రసాద్, సొసైటీ చైర్మన్ నెక్కంటి. వెంకటరాయుడు, గ్రామ వైసిపి అధ్యక్షులు గోడవర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డిని వైసిపి నాయకులు సత్కరించారు. అలాగే గ్రామంలో అర్హులైన 55 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కొత్తపేట నియోజక వర్గంలో 17 వేల మందికి ఇళ్ల పట్టాలు అందించామని అన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే జగనన్న సురక్ష సర్వే ద్వారా వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, జెడ్‌పిటిసి సభ్యుడు తోరాటి సీతామహాలక్ష్మి మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, ఎంపిడిఒ జాన్ లింకన్, తహశీల్దార్ ఐపి.శెట్టి, కార్యదర్శి ఓబుల్ రెడ్డి వేణి, ఎంపిటిసి సభ్యులు నెక్కంటి పరిమళ, వాలంటరీలు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితునికి చెక్కు అందజేస్తున్న ఎంఎలజీసి తోట

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-మండపేట

రాయవరంలోని వెంటూరు గ్రామానికి చెందిన గుబ్బల హేమకిరణ్‌కి ప్రమాద కారణంగా వెనుముక్క సమస్యతో బాధపడుతున్నాడు. అతనికి ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.2,5000 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వచ్చింది. ఈ చెక్కును ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు చేతుల మీదుగా శుక్రవారం బాధితునికి అందజేశారు. ఈ తోట మాట్లాడుతూ ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు బాధిత కుటుంబానికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వాసంశెట్టి వెంకట్రావు, సర్పంచ్ వాసంశెట్టి రాధాకృష్ణ, ఉపసర్పంచ్ నున్న ప్రదీప్ కుమార్ లు పాల్గున్నారు.

భీమేశ్వరుని దర్శించుకున్న ఎన్నికల సంఘం జాయింట్ సెక్రెటరీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఆశీర్వచనాలు అందజేస్తున్న అర్చకులు

ద్రాక్షా రామ భీమేశ్వర స్వామిని రాష్ట్ర ఎన్నికల సంఘం జాయింట్ సెక్రెటరీ జివి.సాయిప్రసాద్ శుక్రవారం కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భీమేశ్వర స్వామిని, మాణిక్యాంబా అమ్మవారికి పూజలు నిర్వహించారు. వారివెంట అధికారులు ఉన్నారు.

4న మండపేట మండల సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం 4న జరుగుతుందని ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

రామచంద్రుడు కాలువను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

పొలాలకు నీరందించేందుకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-అంబాజీపేట

పట్టణంలోని రామచంద్రుడు, కపిలేశ్వరపురం మండలంలోని నిడసనమెట్ట కాలువలను ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలలో చెత్తాచెదారం, తూటు పెరిగిపోవడంతో పంట పొలాలకు నీరు అందడం లేదన్నారు. దీంతో వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఆకుమడులు ఎండిపోతున్నాయన్నారు. గత నెల 5న కాలువలో నీరు వదిలినప్పటికి నేటికీ పొలాలకు నీరు అందడం లేదన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 24 గంటల్లో పొలాల్లోకి నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎక్సైజ్ దాడుల్లో నిందితుల బైండోవర్

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలో ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన పాత నిందితులను మండల మేజిస్ట్రేట్ ముందు బైండోవర్ చేశామని దేవరపల్లి ఎస్ఇబి సిఐ డి.సుధా తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎక్సైజ్ దాడులలో పట్టుబడిన 36 మంది నిందితులను గోపాలపురం మండల మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. పలు మండలాలకు చెందిన పరారీ నిందితులైన నల్లజర్ల మండలం దూబచర్లకు చెందిన మోత్తిరెడ్డి శ్రీనివాస్, దేవరపల్లి మండలం చిన్నాయగూడెంకు చెందిన నీలం సుబ్బారావు, అదే మండలం ఎర్నగూడెంకు చెందిన బొల్లం వీర్రాజులను రిమాండుకు తరలించామన్నారు.

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

సారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని వెంగయ మ్మాపురంలో సారా తరలిస్తున్నాడని జగ్గంపేట పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం జగ్గంపేట ఎస్ఐ విద్యాసాగర్ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పది లీటర్ల సారాతో ఉన్న రెండు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. సారా రవాణా చేస్తున్న వెంగయమ్మాపురానికి చెందిన దశరథి ఆంజనేయులు అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి పెద్దాపురం కోర్టులో హాజరుస్తామన్నారు.

విద్యుదాఘాతానికి వృద్ధుని మృతి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

స్థానిక ఆర్‌టిసి డిపో సమీపంలో విద్యుద్ఘాతానికి వృద్ధుడు మరణించిన చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మృతుని కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాలుఇవి.. లింగంపర్తి గ్రామానికి చెందిన గొర్ల వెంకటేశలు (68) స్థానిక వెంకటేశ్వర కల్యాణ మండపంలో స్వీపర్ చేస్తూ, మతిస్థిమితంలేని భార్యతో కలిసి నివసిస్తున్నాడు. గురువారం సాయంత్రం అతను వెంకటేశ్వర ఫంక్షన్ హాలుకు, ఆర్‌టిసి కాంప్లెక్స్ కాంపౌండ్ వాల్‌కు మధ్యలో తుప్పలను తొలగిస్తుండగా విద్యుద్ఘాతానికి గురై మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుని కుమారుడు గొర్ల రాజు ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రతిపాడుకు తరలించారు.

రైలు పట్టాలపై యువకుని మృతదేహం గుర్తింపు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

యువకుడు మృతదేహాన్ని శుక్రవారం చిత్రాడ రైల్వే పట్టాల సమీపంలో ఆర్‌పిఫ్ పోలీసులు గుర్తించారు. మృతుని జేబులో ఉన్న పర్స్ లో ఉన్న ఆధారంగా పాత ఇసుకపల్లి గ్రామానికి చెందిన దడాల బంగారు బాబుగా గుర్తించామని ఆర్‌పిఎఫ్ పోలీసులు తెలిపారు దీనిపై కేసు నమోదు చేశారు.

పట్టణాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-మండపేట

పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశాలకు ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా హాజరయ్యారు. అజెండాలో పొందుపరిచిన 23 అంశాలకుగాను 22,23 అంశాలను రికార్డు చేయగా మిగిలిన అన్ని అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ తొలి సమావేశం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సొసైటీల వివరాలను అప్‌లోడ్ చేయాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించారు. అన్ని పంచాయతీలు/గ్రామాలు /డెయిరీ/ మత్స్యకారుల సహకార సంఘాల పరిధిలో ఉండేలా కొత్త బహుళార్థసాధక పిఎసిఎస్/ డెయిరీ/ మత్స్య సహకార సంఘాల ఏర్పా టు కోసం జిల్లా ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో సహకార అభివద్ధి కమిటీకి మార్గదర్శకాలు త్వరలో విడుదల కానున్నాయని ఈ లోపు సంఘా లన్నిటిని నమోదు చేసుకోవాలని సూచించారు.జిల్లాలో మొత్తం 316 రెవెన్యూ గ్రామాలు, 385 పంచాయి తీ గ్రామాలు మరియు 22 మండలాలను కవర్ చేస్తూ జిల్లాలో 166 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉన్నా యన్నారు. ప్రస్తుతం జిల్లాలో డెయిరీ సహకార సంఘాలు లేవని అయితే, జగనన్న పాల వెల్లువ పథకం కింద కొత్తగా ప్రవేశపెట్టిన 212 గ్రామాల ను కూడా మహిళా డెయిరీ సొసై టీల రిజిస్ట్రేషన్ కోసం గుర్తించాలన్నారు. పాల సేకరణ ప్రారంభమైన తర్వాత, 90 రోజులకు పైగా నిరంత రం పాలను సరఫరా చేసే అర్హతగల మహిళా పాల సరఫరాదారులతో ఈ సొసైటీలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఎ.రాధాకృష్ణారావు, నాబార్డు డిడిఎం స్వామి నాయుడు, డిసిసిబి డిజిఎం శ్రీధర్, డిపిఒ కష్ణకుమారి జిల్లా మత్స్యశాఖ అధికారి షేక్ లాల్ మహమ్మద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసు బాబు తదితరులు పాల్గొన్నారు.

హనీకి అక్షరాభ్యాసం చేయించిన కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

అక్షరాభ్యాసం చేయిస్తున్న కలెక్టర్

అల్లవరం మండలం నక్కా రామే శ్వరం గ్రామానికి చెందిన కొప్పాడి రాంబాబు, నాగలక్ష్మి దంపతుల కుమార్తె హనీ అరుదైన వ్యాధితో బాధపడడాన్ని తల్లిదండ్రుల ద్వారా తెలుసుకొని ఆరోగ్యం భవిష్యత్తు గురించి సిఎం జగన్ గత అక్టోబర్ నెలలో రూ.కోటి మంజూరు చేశారు. శుక్రవారం పాప హని విద్యా భ్యాసం నిమిత్తం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆయన చాంబర్లో పాప హనీకి అక్షరాభ్యాసం చేయించారు. హనీని ఉన్నత ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ ఢిల్లీ పబ్లిక్ స్కూలు కామనగరు సమనస నందు ఉచితంగా ప్రవేశం కల్పించారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-మండపేట

జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని రామచంద్రపురం ఆర్‌డిఒ సింధు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ పై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండపేట నియోజకవర్గ టార్గెట్ అధికంగా ఉందని లక్ష్యానికి చేరుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఓ.రామకృష్ణ, మండల అభివృద్ధి ఐదం రాజు, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, జెఇ ఎం.భాగ్యరాజు, డిప్యూటీ తహశీల్దార్ పద్మ, గృహ నిర్మాణ శాఖ అధికారులు, అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

అమ్మఒడి చెక్కు అందజేస్తున్న ఎంపీ అనురాధ, ఎంఎల్ఎ చిట్టిబాబు

అమృత్ సరోవర్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉపాధి హామీ అమృత్ సరోవర్ పథకంలో మంజూరైన భీమనపల్లి ఊర చెరువు పూడికతీత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఉపాధి కూలీలతో చేపట్టిన ఈ పూడికతీత పనులను శుక్రవారం సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ పర్యవేక్షించారు. రూ.8 లక్షల వ్యయంతో ఉపాధి కూలీల ద్వారా చెరువును ఆధునికీకరిస్తున్నట్లు ఉపాధి ఎపిఒ వి.రాజామణి తెలిపారు.ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-అయినవిల్లి

విద్యారంగం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అమలాపురం ఎంపీ చింతా అనురాధ, పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు శుక్రవారం సిరిపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని 4 వ విడత జగనన్న అమ్మ ఒడి చెక్కులను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎంఇఒ జివి.కనకదుర్గ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీని వాసరావు, తహశీల్దార్ నాగలక్ష్మమ్మ, ఎంపిడిఒ వెంకటా చార్యులు, వైస్ ఎంపిపి బయ్య చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులు లక్ష్యంతో అమ్మ ఒడి

మామిడికుదురు పేద వర్గాల కుటుంబాల్లో పిల్లలు ఉన్నత చదువులు చదవాలని లక్ష్యంతో అమ్మ ఒడి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మామిడికుదురు హైస్కూల్ విద్యార్థులకు శుక్రవారం అమ్మఒడి నిధులు ను విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారిని కె.హెలీనా, జెడ్‌పిటిసి సభ్యుడు కె.అంజిబాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సూరిశెట్టి బాబి, నగరం పిఎసిఎస్ అధ్యక్షులు కటకంశెట్టి ఆదిత్య , ఎంఇఒ-2 ఎం.వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

పారాలీగల్ వాలంటీర్లకు శిక్షణ

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు మండల న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పారా లీగల్ వాలంటీర్లు గా ఎంపికైన వారికి శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులను శుక్రవారం రాజోలు సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సెల్ కమిటీ ఛైర్మన్ ప్రమీలా రాణి ప్రారంభించారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యుడు ఎల్‌వి.ప్రసాద్, న్యాయవాదులు ఆచంట శ్రీనివాస్, సి.హెచ్. సాగర్, రజిత, సుధ తదితరులు పాల్గొన్నారు

నిరసన తెలుపుతున్న బాధితులు

ఇళ్ల తొలగింపుపై సిపిఎం ఖండన

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం మున్సిపాలిటీ 20వ వార్డు లో కంసాలి గరువులో 20 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్న వారి ఇళ్లను నగర పంచాయతీ తమకు నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేస్తున్నారంటూ శుక్రవారం బాధితుల నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సిపిఎం నాయకులు గుదే దుర్గాప్రసాద్, సుఖిలే సూర్యనారాయణ మాట్లాడుతూ ఇక్కడ ఎస్‌సి, ఎస్‌టిలు ఉంటున్నారని అన్నారు. వాళ్ల ఉంటున్న ప్రదేశాన్ని కొద్దిగా మెరక వేసుకుని జీవనం సాగిస్తున్నారని అన్నారు. వారికి కనీసం ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇళ్ళను కూల్చివేయడానికి ఆదేశాలు ఇచ్చిన నగర పంచాయతీ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలన్నారు. సచివాలయం సిబ్బంది పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్కడ నివాసం ఉంటున్న వారందరికీ హౌసింగ్ లోన్ ఇచ్చి ఇల్లు నిర్మించుకునే విధంగా సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

గ్రావెల్ తవ్వకాలను అడ్డుకున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-మండపేట

ద్వారపూడి శివారు వేములపల్లిలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలను ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు శుక్రవారం అడ్డుకున్నారు. తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా అని అక్కడ వున్న కొందరు ప్రయివేటు వ్యక్తులను ప్రశ్నించగా తమకేమీ తెలియదన్నారు. ఇప్పటి వరకు 120 లారీల గ్రావెల్ ను అక్కడ నుండి తరలించినట్లు తెలిపారు. ఈ విషయంపై తహశీల్దార్‌కు ఫోన్ చేయగా ఆయన తనకేమీ తెలియదని, విఆర్‌ఒను అడిగి చెబుతానని అన్నారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ వైసిపి నాయకులు ఇసుక, గ్రావెల్ మట్టిని అక్రమంగా దోచుకుపోతున్నారని ఆరోపించారు. తక్షణం జరిగిన తవ్వకాలపై కేసులు నమోదు చేసి బాధ్యులపై చర్యలు చేపట్టాలని వేగుళ్ళ డిమాండ్ చేశారు. ఆయన వెంట టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోషకాహార కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-అయినవిల్లి

ముక్తేశ్వరం సెంటర్‌లో జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, మరియు శ్రీరామానంద ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెచ్‌ఐవి బాధిత చిన్నారులకు పోషకాహారం కిట్లను శుక్రవారం అయినవిల్లి జెడ్‌పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసురావు, అమలా పురం వైసిపి నాయకులు వంటెద్దు వెంకన్న నాయుడు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామనంద చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చిక్కం సుబ్బారావు, ఉపాధ్యక్షులు ఆకుల రాము, రిశ్విక్ మరియు వైసిపినేతలు వార జయసావిత్రి, కాకిలేటి శ్రీను, జల్లి సుజాత, కడలి వెంకటరమణ, కడలి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సెక్షన్ 30 అమలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

జూలై 1నుంచి 31వ తేదీ వరకు రామచంద్రపురం సబ్‌డివిజన్ పరిధిలో సెక్షన్ 30 యాక్ట్ అమలు చేస్తున్నామని శుక్రవారంఒక ప్రకటనలో పోలీసులు పేర్కొన్నారు. ఈ నిబంధనల ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు సమావేశాలు ఊరేగింపులు వంటివి నిర్వహించ రాదని, రామచంద్రపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ని రామచంద్రపురం, ద్రాక్షారామ, పామ ర్రు, మండపేట టౌన్, మండపేటరూరల్, రాయ వరం, అంగర, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ప్రాం తాలకు ఇది వర్తింప చేస్తున్నామన్నారు. నిషే ధా జ్ఞలు ఉల్లంఘించినవారిపైచర్యలు తీసుకుంటామన్నారు.

'ఉపా' చట్టాన్ని రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-రామచంద్రపురం

ధర్నాలో పాల్గొన్న నాయకులు

ఉపా చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ పలువురు నాయకులు కె.గంగవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు, అరుణోదయ కార్యదర్శి వి.భీమాశంకర్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు బి.సిద్ధు మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా, సుధా భరద్వాజ్ ఆనంద్ లాంటి వాళ్ళు ఏళ్ల తరబడిజెల్లోఉన్నారని, జైల్లోని మేధావులను, విద్యార్థి సంఘం నాయకులను, మహిళా సంఘాల నేతలను విడుదల చేయాలని ఉపా చట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కె.గంగవరం తహశీల్దార్ శర్మకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమలో ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు అంబటి కృష్ణ, దళిత హక్కుల నాయకులు గుబ్బల శ్రీను, వి.రామకృష్ణ, సిహెచ్.పట్టాభి, ఎం.దుర్గారావు, కె.లెనిన్‌బాబు తదితరులుపాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నేను, **రంకిరెడ్డి పద్మ** W/o. శ్రీహరి డోర్.నెం. 4-106/5, కరుటూరివారి వీధి, **తీపర్రు,** పెరవలి (మం) తూ.గో.జిల్లా, నివాసిని, నా ఆధార్ నెం. **2584 2587 5056** తూ.గో.జిల్లా, పెరవలి(మం) తీపర్రుగ్రామంలో నాపేరుమీదఉన్న ఇంటితాలూకు ఒరిజినల్‌దస్తావేజు నెం.6269/2006, యొక్క లింక్‌డాక్యుమెంట్ నెం.**4386/1999**రు గలవి మా ఇంటినుండి జిరాక్ నిమిత్తం వెళ్లుచుండగా 10/07/2020న పోయినవి. కావున డాక్యుమెంట్స్ దొరికిన వారు దయచేసి ఈ ఫోన్‌నెంబర్‌కు తెలుపగలరు. సెల్.నెం. **9493939765**

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
శ్రీకృష్ణ డెంటల్ మల్టీ స్పెషాలిటీస్ హాస్పటల్
ఇంప్లాంట్ & లేజర్ సెంటర్

వైద్య వృత్తిలో అమూల్యమైన సేవలు అందిస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
డా॥ బి.యస్.వి.ఎస్.ప్రసాద్ BDS, దంత వైద్య నిపుణులు
కాలేజ్ రోడ్, దుర్గ గుడి, ఆదిత్య కాలేజ ఎదురుగా, దొమ్మేటి వారి వీధి, అమలాపురం. ఫోన్: 08856-235000 సెల్: 77992 35000, 94932 35000

శ్రీరామ్ హాస్పటల్

కాలేజ్ రోడ్, అమలాపురం
ఫోన్: 08856-231239
సెల్: 99121 11239
డా॥ కొల్లు సునీత M.B.B.S., DA ఎనస్థీషియాలసిస్ట్, జనరల్ వైద్య నిపుణులు
కళా వెంకట్రావు వీధి, భీకన్న హోటల్ ఎదురుగా, ఎస్.కె.బి.ఆర్. కాలేజ్ రోడ్, అమలాపురం
డా॥ కొల్లు శ్రీనుబాబు M.S.FIAGES జనరల్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్
ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
ఎండోస్కోపి, ల్యాప్రోస్కోపిక్ సర్జరీ చేయబడును
లేజర్ ద్వారా నొప్పి లేకుండా పైల్స్, ఫిస్టులా, ఫిషర్ వెరికోస్ వెయిన్స్ (EVLT) చేయబడును.
మావద్ద లభించు వైద్యసేవలు : అన్నిరకముల జనరల్ సర్జరీలు, ఎండోస్కోపీ పరీక్షలు, అత్యాధునిక ల్యాప్రోస్కోపిక్ సర్జరీలు, క్యాన్సర్ సర్జరీలు, ప్లాస్టిక్ సర్జరీలు, లివర్, పేగు సంబంధిత వ్యాధులకు, లేజర్ సర్జరీలు, అన్నిరకముల ఎమర్జెన్సీ ఆపరేషన్స్ చేయబడును.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
అధికారులకు, ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు, వైద్యులకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

డాక్టర్ హిమజ
వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్
చేబ్రోలు, గొల్లప్రోలు మండలం

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రజా శ్రేయస్సు కొరకు రేయింబవళ్ళు శ్రమిస్తున్న డాక్టర్లకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
సూర్య డయాగ్నోస్టిక్స్
ఎస్‌కెబిఆర్ కాలేజ్ రోడ్, అమలాపురం, ఫోన్: 99488 40967
గల్ఫ్ మెడికల్ చేయబడును
కె.వి.ఎన్.రాజు, D.M.L.T.,
శ్రీ సాయి శ్రీదేవి డయాగ్నోస్టిక్ & స్పెషాలిటీ ల్యాబ్
డీలక్స్ థియేటర్ ఎదురుగా, సిటీకేబుల్ రోడ్, అమలాపురం
ఫోన్: 96667 37919, 9640900569
అన్నిరకముల రక్త పరీక్షలు చేయబడును
గల్ఫ్ మెడికల్ చేయబడును
దొంగ రవి కిరణ్, D.M.L.T.,
శ్రీలక్ష్మి విజయ లేబొరేటరీస్
సలామ్ హాస్పటల్ ఎదురుగా, గణపతి సెంటర్‌హౌస్ ప్రక్కన గవర్నమెంటు హాస్పటల్ రోడ్, అమలాపురం
సెల్: 9010256239, 7386689422
అన్నిరకముల రక్త పరీక్షలు చేయబడును
గల్ఫ్ మెడికల్ చేయబడును
వి.కె.ఆర్.కుమార్ (కోటి), B.A., DMLT
ఆయుష్మాన్ డయాగ్నోస్టిక్ సెంటర్
ఉమా ఫ్రెష్ మార్ట్ ఎదురుగా, భూపయ్య అగ్రహారం అమలాపురం, సెల్: 9177716086, 9398631690, 8374288909
అన్నిరకముల రక్త పరీక్షలు చేయబడును
గల్ఫ్ మెడికల్ చేయబడును
ఎన్.రజిత, B.Sc., MLT

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
తోటి డాక్టర్లకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
భాస్కరరాజు హాస్పటల్
Women and Child Care
ప్రకాష్‌నగర్, రాజమండ్రి, ఫోన్: 0883-2467423
డా॥ దాట్ల సతీష్ M.D (Paediatrics), D.M (Neonatology)
డా॥ దాట్ల దివ్య M.S (OBGY), FMAS, DMAS, Obestetrics & Gynaecologist, Laparoscopic Surgeon

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
కనిపించని ఆ దేవుడు ఊపిరి పోస్తాడు...
కనిపించే ఈ దేవుళ్ళు మనకు పునర్జన్మను ప్రసాదిస్తారు...
వైద్యులే అసలైన దేవుళ్ళు... హ్యాపీ డాక్టర్స్ డే...

Dr. M.Shahzad Ali
Medical Officer
Government Ayurvedic Dispensary
Atchampeta, Samalkota Mandalam
Kakinada Dist.,

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
అవిడి, కొత్తపేట మండలం

అంకితభావంతో ప్రజలకు వైద్యసేవలు అందిస్తూ... ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
డా॥ పి.ఆర్.రవికుమార్, MBBS, వైద్యాధికారి
డా॥ వి.ఇందిర భారతిరాయ్, MBBS, వైద్యాధికారిణి
మరియు పిహెచ్‌సి సిబ్బంది

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రజా శ్రేయస్సు కొరకు రేయింబవళ్ళు శ్రమిస్తున్న డాక్టర్లకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
వేట్లపాలెం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా
డాక్టర్ పి.ప్రశాంత్ మెడికల్ ఆఫీసర్, పిహెచ్‌సి, వేట్లపాలెం
డాక్టర్ వై.శ్రీ హిమవతి మెడికల్ ఆఫీసర్, పిహెచ్‌సి, వేట్లపాలెం

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

ప్రజా శ్రేయస్సు కొరకు రేయింబవళ్ళు శ్రమిస్తున్న డాక్టర్లకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ వెంకట దుర్గా నీలిమ చొల్లంగి M.S, MCH (Plastic Surgery)
డా॥ అనిల్‌కుమార్ చొల్లంగి M.S. (Ortho), F.I.J.R. Trauma & Joint Replacement Surgeon
అనిల్ ఆర్థో & ప్లాస్టిక్ సర్జరీ హాస్పటల్
కాలేజ్ రోడ్ ట్రెండ్స్ ఎదురుగా, అమలాపురం, ఫోన్: 08856-233235, సెల్: 9522789345

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజలకు వైద్యం ద్వారాసేవలందిస్తూ... అందరికీ ఆరోగ్యం అందిస్తున్న కడియపు లంక P.H.C. వైద్యులకు, సిబ్బందికి, కడియం C.H.C. వైద్యులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...

టి.నాగమణి ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు కడియం మండలం
పి.పద్మ సెక్రటరీ, ఆశా వర్కర్ల సంఘం కడియం మండలం
వి.లక్ష్మి ఆశా వర్కర్ల సంఘం కడియం మండలం
మరియు కడియం మండలం ఆశా వర్కర్ల యూనియన్ సభ్యులు

ఫ్యామిలీ ఫిజిషియన్‌తో మెరుగైన వైద్యం

కడియపులంక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జెస్సి సుప్రియ

ప్రజాశక్తి-కడియం

ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని, గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి ప్రతిచోటా సుమారుగా 70 నుంచి 90 మంది వైద్య సేవలు పొందేందుకు వస్తున్నారని, వీరందరికీ వైద్య సేవలతో పాటు హెల్త్ కౌన్సిలింగ్ చేస్తున్నామని కడియపులంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ జెస్సీ సుప్రియ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తితో ఆమె మాట్లాడారు. ప్రస్తుత కాలంలో సంభవించే సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్య సిబ్బంది పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రతి శుక్రవారం శానిటేషన్, క్లోరినేషన్ చేయడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రస్తుత సీజన్లో కాచి చల్లార్చిన నీరు తాగాలని, వండిన పదార్థాలపై ఈగలు వాలకుండా మూతలు పెట్టుకోవాలన్నారు. వీలైనంత వరకు వేడి పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. బయట ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నామని, విద్యార్థులు, చిన్నారులకు కావాల్సిన మందులు అందజేస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని, వైద్య ఆరోగ్య సిబ్బందితో పాటుగా ఇటీవల నియమితులైన ఎంఎల్‌హెచ్‌పిలు స్థానికంగా అందుబాటులో ఉంటున్నారన్నారు. వారి సూచనలు సలహాలు పాటించాలని, వారు అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు.

ప్రతిపక్ష ఫిర్యాదుపై అత్యుత్సాహం ఎందుకు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్పందనలో వచ్చిన ఆక్రమణ తొలగింపు ఫిర్యాదుపై మున్సిపల్ అధికారులు అత్యుత్సాహంగా కదిలి హడావిడి చేయటం ఏమిటని పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులను నిలదీశారు. శుక్రవారం ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో కౌన్సిలర్‌లు ఆరేళ్ళ వీర రాఘవ, విడదాసరి రాజా, పప్పల దుర్గారావు మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు దర్గా సెంటర్‌లో ఆక్రమణ తొలగించాలని ఫిర్యాదు చేస్తే మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్కడికి వెళ్లి అత్యుత్సాహంతో హడావుడి చేయటం ఏమిటని మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లను నిలదీశారు. దీనిపై కమిషనర్ జె.సురేంద్ర వివరణ ఇస్తూ ప్రభుత్వ స్థలం ఆక్రమణ జరుగుతుందని స్పందనలో వచ్చిన ఫిర్యాదు మేరకు దర్గా సెంటర్‌లో బస్సు షెల్టర్ ప్రాంతాన్ని పరిశీలించామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఉమామహేశ్వరరావు, డిఇ ఆదినారాయణ రావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. బంగారమ్మ గుడి వీధిలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న బోర్‌వెల్, మంచినీటి పైపులైను నిర్మాణానికి, రూ.8 లక్షలతో దర్గా సెంటర్ పెట్రోల్ బంక్ ఎదురుగా కల్వర్టు అప్రోచ్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గోకేడ అప్పారావు, సిమ్మ సూర్యావతి, విడదాసరి రాజా, కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు ముప్పన వీర్రాజు, నీలంశెట్టి పండు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా దడాల రమణయ్య జయంతి

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రథమ ప్రాంతీయ పరిపాలనాధికారి దడాల రమణయ్య జయంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జెండా స్తంభం వద్ద నున్న ఆయన విగ్రహానికి ఇన్చార్జి పరిపాలనాధికారి, ఎస్ఆర్‌కె ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ వరుగు భాస్కర రెడ్డి, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లా సూర్యప్రకాష్ రావు, రమణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

90 పోస్టులకు 2వేల దరఖాస్తులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిజిహెచ్‌లో సంవత్సరం పాటు కాంట్రాక్ట్ పరిధిలో 90 పోస్టులకు విడుదల చేసిన నోటిఫికేషన్‌లో భాగంగా అభ్యర్థుల నుంచి 2000 అప్లికేషన్లు వచ్చినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతాదేవి తెలిపారు. శుక్రవారం చివరి రోజున అభ్యర్థుల నుంచి అప్లికేషన్లు తీసుకుని జిఎన్ఎమ్, ఎఎన్ఎం, స్టాఫ్ నర్స్ పోస్టులకు అప్లికేషన్లు వేరు చేశారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అప్లికేషన్లను పరిశీలించిన అనంతరం ఈనెలాఖరున అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు ఎటువంటి ప్రలోభాలకూ లొంగకూడదన్నారు.

లీగల్ వాలంటీర్ల సేవలు వారధిగా ఉండాలి

ప్రజాశక్తి-పిఠాపురం

ప్రజలకు న్యాయ సేవా సంస్థకు వారిధిగా పారా లీగల్ వాలంటీర్ల సేవలు ఉండాలని పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి ఎ.వాసంతి అన్నారు. శుక్రవారం స్థానిక కోర్టు హాలు ఆవరణలో నూతనంగా ఎంపికైన పారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ శిబిరరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటీర్లు గ్రామ పట్టణ పరిధిలో పలు సమస్యలు న్యాయవాదుల ద్వారా మండల న్యాయ సేవాధికార సంస్థ నుంచి కోర్టుకు విన్నవిస్తే సమస్యలు పరిష్కరించవచ్చన్నారు. న్యాయ సేవాధికార కార్యక్రమాలు, కరపత్రాలు పలు అవగాహన కార్యక్రమాలు వాలంటీర్ల ద్వారా ప్రజలకు అందజేయవచ్చన్నారు. ఎంపికైన వాలంటీర్లకు చట్టాలపై అవగాహన, కోర్టు రూల్స్ తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగ రాజారావు, ఉపాధ్యక్షులు కేసర్ భాస్కర్, శిక్షణ అందించిన బాదం ఈశ్వర్ బాబు, ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న అదనపు జడ్జి

బిసిల రక్షణ చట్టం చారిత్రాత్మకం

ప్రజాశక్తి -కరప

బిసిలకు రక్షణ చట్టం చేస్తామని టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించడం చారిత్రాత్మకం అని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం గురజనాపల్లిలోని అడివిపూడిలో 'వస్తున్నా మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి' కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుల్లిపల్లి శ్రీనివాసరావు, బుంగా సింహాద్రి, కోటా శ్రీను, లంక శ్రీను, మాసా సత్యనారాయణ, శుభ మహేష్, వై.సుకుమార్, పిల్లి రాముడు, విష్ణు, బొజ్జ భవాని సాంబశివరావు, లక్ష్మి, గొల్లపల్లి బుజ్జి, మద్దూరి స్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

నేటి నుంచి డెంగీ మాసోత్సవాలు

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

సరైన అవగాహన ద్వారా డెంగ్యూ వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి.ప్రశాంత్ తెలిపారు. శనివారం నుంచి ఈ నెల 31వ తేదీ వరకు పిహెచ్‌సి పరిధిలోని అన్ని గ్రామాల్లో డెంగ్యూ మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జూలై 1వ తేదీ నుండి నెల రోజులు పాటు జరిగే ఈ అవగాహన కార్యక్రమాలపై ఇప్పటికే ఆయా సబ్ సెంటర్ పరిధిలో ఎంఎంఎల్ హెచ్‌సిలు, ఎఎఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించినట్టు చెప్పారు. 21 సచివాలయాలు పరిధిలో డెంగ్యూ వ్యాధి నివారణ నిర్మూలనపై ప్రజలకు విస్తతంగా అవగాహన కల్పిస్తారన్నారు. టైగర్ దోమ వల్ల డెంగ్యూ వ్యాధి ప్రబలుతుందన్నారు. ఈ దోమ శరీరంపై నల్లని తెల్లని మచ్చలు ఉంటాయని, ఈ దోమ పరిమాణంలో కొంచెం పెద్దదిగా ఉంటుందన్నారు. చల్లని తేమగా ఉండే ప్రాంతంలో, నీటి నిల్వలు ఉండే పాత్రలోనూ, కుర్చీల కింద టేబుల్స్ కింద గుడ్లు పెట్టి సంతనోత్పత్తిని పెంచుతాయన్నారు. ఇళ్లలోని తలుపులు కిటికీలకు మెస్‌లు ఉపయోగించాలన్నారు. సమీప ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని, దోమల బ్యాట్లు ఉపయోగించడం ద్వారా డెంగ్యూ దోమలను అరికట్టవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.శ్రీహిమవతి, పాల్గొన్నారు.


డాక్టర్ పి.ప్రశాంత్

ఎంఎస్ఎన్ పీజీ సెంటర్‌ను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఎంఎస్ఎన్ పీజీ సెంటర్‌ను అభివద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు నన్నయ యూనివర్సిటీ విసి పద్మరాజుకు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు, జిల్లా సహాయ కార్యదర్శి జి.దినేష్ కుమార్ పీజీ సెంటర్లో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ఈ సమ్యసలు పరిష్కరించి సెంటర్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.వరహాలు, సాయిత్, తేజ పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక స్పందనకు 31 అర్జీలు

ప్రజాశక్తి-కాకినాడ

ఎస్‌సి, ఎస్‌టి ప్రజల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ స్పందన హాల్లో నిర్వహించిన ప్రత్యేక ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక స్పందన కార్యక్రమంలో 31 అర్జీలు వచ్చాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియ, డిఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి, జెడ్‌పి సిఇఒ ఎ.రమణారెడ్డిలతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

సచివాలయ కార్యదర్శులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఉభయగోదావరి జిల్లాలో గ్రామ సచివాలయాల్లో సెక్రెటరీలుగా పనిచేస్తున్న 52 మంది సిబ్బంది బదిలీల కోసం డిపిఒ విక్టర్ సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. కాకినాడ జిల్లాలో పనిచేస్తున్న 35 మంది, ఇతర అంతర్ జిల్లాల్లో పనిచేస్తున్న 17 మంది మొత్తంగా కలిపి 52 మందికి శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించినట్టు డిపిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్ ఆంజనేయులు, ఐఎన్ శ్రీనివాస్, బి.అర్జున్ పాల్గొన్నారు.

అలరించిన జెవివి నాటక ప్రదర్శన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మాదకద్రవ్యాల వినియోగం, సమాజంలో యువత పెడదోవ పడుతున్న అంశాలపై జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు నాటక పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక, మద్య పాన వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు సమాజాన్ని మేలుకొలిపే నాటికలు ప్రదర్శించారని ప్రసంచించారు. ఈ కార్యక్రమంలో జెవివి కన్వీనర్ డాక్టర్ సూర్యనారాయణ, వైద్యురాలు మైమూమి షబానా, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సింహాచలం, వైస్‌ప్రిన్సిపల్ పి.ప్రయాగమూర్తి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడపగడపకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా చొల్లంగిలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బూరెల వెంకటరాజు, ఎంపిపి సునీత, జెడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, కాపవరపు శ్రీదేవి, వారా సూర్య కుమారి, శివాజీ గణేష్, మాసా శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, టిల్లపూడి నాగేశ్వరరావు, దున్న శ్రీకాంత్, కొపనాతి నాగరాజు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సురక్ష పథకం ఏర్పాటు చేశారని జెసిఎస్ మండల కన్వీనర్ బండారు రాజా వెల్లడించారు. జగనన్న సురక్ష పథకం అవగాహన సదస్సు శుక్రవారం మండలంలోని మర్రిపాక, ఇర్రిపాక గ్రామాల్లో నిర్వహించారు. వాలంటీర్లు, గహ సారథులకు నిర్వహించిన అవగాహన సదస్సులో రాజా మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ప్రతీ అర్జీనీ కంప్యూటరీకరణ చేస్తామన్నారు. వీటిని అధికారుల బృందాలు పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అమలు చేస్తారని తెలిపారు.





జగనన్న ఆణిముత్యానికి కలెక్టర్ ఆసరా

ప్రజాశక్తి-కాకినాడ

జగనన్న ఆణిముత్యానికి కలెక్టర్ కృతికా శుక్లా ఆసరాగా నిలిచారు. పేదరికం పైచదువులకు అడ్డంకిగా ఉందని సాయం చేయాలని అడిగిందే తడవు సత్వరం సాయమందించారు. జగ్గంపేట మండలం, రాజపూడికి చెందిన నంగన అక్షయ పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు 585 మార్కులు సాధించింది. జిల్లాస్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. ఐఐటీలో చేరాలనే లక్ష్యంతో టాలెంట్ టెస్ట్ రాసి ఒక ప్రముఖ జూనియర్ కళాశాలలో ప్రవేశం పొందింది. రెండేళ్లకు కలిపి రూ.3,20,000 అవుతుందని యాజమాన్యం చెప్పడంతో ఆర్థిక పరిస్థితి సహకరించక కలెక్టర్‌ను ఆశ్రయించారు. కలెక్టర్ వెంటనే రిలయన్స్ ఇండస్ట్రీస్ కార్పొరేట్ సామాజిక బాధ్యత ద్వారా శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో చేరేలా చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అక్షయ, ఆమె తండ్రి సత్యనారాయణ కలెక్టర్ కతికా శుక్లాను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి- యు. కొత్తపల్లి

కొత్త మూలపేటలో ఇటీవల గాయపడిన మాత కిరణ్, అనారోగ్యం పాలైన మాతా చిన్నారావును శుక్రవారం ఎంపిపి కారే సుధా శ్రీనివాస్ పరామర్శించారు. ఒక్కొక్కరికీ రూ.ఐదు వేల సాయం అందించారు. పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను పరామర్శించినట్లు చెప్పారు.

శిక్షణా తరగతులతో అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

నూతనంగా ఎంపికైన పారా లీగల్ వాలంటీర్లు చట్టాలపై అవగాహన పెంచుకుని ప్రజలకు చట్టాల గురించి వివరించాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఎన్ సరస్వతి అన్నారు. నూతనంగా ఎంపికైన పారా లీగల్ వాలంటీర్లకు రెండు రోజులపాటు స్థానిక కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించే శిక్షణ తరగతులను శుక్రవారం ఆమె ప్రారంభించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణ్యం(మణి) అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. ఈ శిక్షణా తరగతులను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ తరగతులలో న్యాయవాదులు మడికి రాంబాబు, అత్తిలి ప్రభాజీ, ఎస్.విశాలక్ష్మి, పి.చిన చంటి వాలంటీర్లకు చట్టాలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎ.విజయలక్ష్మి, ఆర్.కామేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్ నూతలపాటి అప్పలకొండ పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్‌లపై అధికారుల నిలదీత

ప్రజాశక్తి-పిఠాపురం

కౌన్సిల్ సమావేశంలో అనధికార లేఔట్లపై అధికారులను కౌన్సిలర్లు నిలదీశారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యవతి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం, సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తొలుత కాంట్రాక్టు కమిటీ ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించి ప్యానల్ కమిటీ చైర్‌పర్సన్ పానల్ కమిటీని ఏకగ్రీవంగా సభ్యులు ఆమోదించారు. తొలుత కౌన్సిల్ సభ్యులు తలిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు బోనాసుల శివ మాట్లాడుతూ గడపగడపకి కార్యక్రమం మొదలుపెట్టి ఆరు నెలలు గడుస్తున్నా పట్టణంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగటం లేదన్నారు. కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ వార్డు అడ్మిన్‌ల ద్వారా డోర్ టు డోర్ సర్వే జరిపి పన్నులు తొలగింపు డిమాండ్లు గుర్తించి కౌన్సిల్ సభ్యులకు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో డిఇ భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న సురక్ష

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథక కార్యక్రమాలు సామర్లకోట పురపాలక సంఘ పరిధిలో జూలై ఒకటి నుంచి 28వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.రామారావు తెలిపారు. జగనన్న సురక్ష పథకంలో ప్రజలు అవసరాలను తెలుసుకునేందుకు అన్ని సచివాలయాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ప్రజలు వారి వార్డు పరిధిలోకి వచ్చే వార్డు సచివాలయంలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలు

ప్రజాశక్తి-కాకినాడ

ప్రభుత్వ ప్రాధాన్య అంశాలైన విద్య, వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. బాల్యవివాహాలు, వైద్య ఆరోగ్యశాఖ, మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, పాఠశాల విద్యాశాఖకు సంబంధించి నాడు-నేడు, జెవికె కిట్ల పంపిణీ, జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంలో జిల్లాల పురోగతిని సిఎస్ జవహర్ రెడ్డి కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో విద్యా శాఖలో జరుగుతున్న రెండో దశ మన బడి నాడు-నేడు పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో గర్భిణులలో రక్తహీనతను నివారించే విధంగా పౌష్టికాహారం తీసుకునేవిధంగా చూడటంతో పాటు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం సక్రమంగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో విద్య, వైద్య, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా అధికారులు కృషిచేయాలని కలెక్టర్ తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ కతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

దళితుల శ్మశానం అభివృద్ధికి వినతి

ప్రజాశక్తి-కాకినాడ

గ్రీవెన్స్‌లో వినతిపత్రం ఇచ్చిన నాయకులు

గొల్లప్రోలు మండలం గొల్లప్రోలు నగర పంచాయతీలో దళితుల స్మశానం అభివృద్ధి చేయాలని కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్‌సి, ఎస్‌టి గ్రీవెన్స్‌లో జెసి ఇలాక్కియాకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘం సీనియర్ నాయకులు అయితా బత్తుల రామేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల స్మశాన అభివృద్ధికి 1235 జిఒ తెచ్చినా జిల్లాలో శ్మశానాలు ఎక్కడా అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. గొల్లప్రోలులో దళితులకు శ్మశానం ఉన్నా ఆ శ్మశానంలో మున్సిపల్ సిబ్బంది నగరంలో ఉన్న చెత్తంతా శ్మశానంలోనే డంప్ చేస్తున్నారని చెప్పారు. దీనివల్ల దళితులు చనిపోతే పూడ్చడానికి మట్టిలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శు బి.సురేష్, కె.సింహాచలం, సభ్యులు ఏలేటి నానిబాబు, అంబేద్కర్ సంఘం నాయకులు పాక సత్తిరాజు, ఎం.నూకాజి, మారెళ్ల ఏసుబాబు, మొర్త నూకరాజు, చిక్కల ఏసుబాబు దార లావరాజు, పాక రామకృష్ణ పాల్గొన్నారు.

బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ప్రతి విద్యార్థి లక్ష్య సాధనకు పట్టుదల, క్రమశిక్షణకలిగి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి స్థాయిలో స్థిర పడాలని జాతీయ ఉత్తమ అవార్డ్ గ్రహీత, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి తోటకూర సాయి రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సీడ్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జెడిపి గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం యు.మీనా మాధురి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సాయి రామకృష్ణ పాల్గొని విద్యార్థులకు భావోద్వేగాల నియంత్రణ, స్టడీ స్కిల్స్, ఆర్థిక అక్షరాస్యత తదితర అంశాలపై సోదాహరణంగా అవగాహన కల్పించారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న సీఫ్ జిల్లా అధ్యక్షులు కేసరి శ్రీనివాసరావు, స్పందన ఫౌండేషన్ సేవ్యం, సామాజిక చైతన్యం పెంపొందించే పలు అంశాలపై చేస్తున్న కార్యక్రమాలని వివరించారు. విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ, సమయ పాలనతో అత్యున్నత శిఖరాలను అధిరోహించ వచ్చని తెలిపారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో లక్ష్య సాధనకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు తుమ్మల లక్ష్మణ దొర, సతీష్, ప్రశాంతి, రాంబాబు, వాణీప్రభ పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో పోస్టింగులపై అరెస్టులు తగవు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ప్రభుత్వాలపై సామాన్యులు విమర్శిస్తూ పోస్టింగులు పెట్టడం భావ ప్రకటన స్వేచ్ఛ అని, అది నేరం కాదని సుప్రీంకోర్టు పేర్కొందని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ సోషల్ మీడియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విధానాలు నచ్చకపోతే విమర్శించడం తప్పు కాదని ఇది రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛని అయితే కులమతాలను రెచ్చగొట్టడం, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడం నేరమని అన్నారు. ఇటీవల కొంతమందిని టార్గెట్ చేసి సభ్య సమాజం హర్షించని, అనైతిక, అనుచిత దాడులు చేస్తుండడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ప్రభుత్వం విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి పరిపాలన కొనసాగిస్తోందని రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పేర్కొన్నారు. శుక్రవారం రూరల్ మండలం, పండూరులోని పిహెచ్‌సిలో మెడికల్ ల్యాబ్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు రోగులకు త్వరితగతిని వైద్యం అందించాలని, ప్రతి అవసరానికీ అన్ని రకాల టెస్టులు, మందులు అందుబాటులోకి తీసుకువచ్చే విధానం ద్వారా సుపరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌కు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వలవల అమ్మాజీ, వలవల వెంకటేశ్వరరావు, జమ్మలమడక నాగమణి, ఎంపిపి గోపిశెట్టి పద్మజా బాబ్జి, ఎంపిటిసి నందిపాటి వెంకట శ్రీనివాస్, శీలి చక్రమ్మ, వైసిపి నాయకులు ధర్మయ్య, సత్తిబాబు, రాంబాబు, వెంకటేశ్వరరావు, ఆదినారాయణ పెదబాబు, చంటి, రాజు పాల్గొన్నారు.

నేటి నుంచి సంపూర్ణ పోషణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

నేటి నుంచి ఇంటి వద్దకే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ సరుకులు అందించనున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఒ మాధవి తెలిపారు. కోరంగి పంచాయతీ సీతారాంపురంలో స్థానిక సర్పంచ్ పెయ్యల మంగేష్ అధ్యక్షతన అంగన్వాడీ తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భిణులు, బాలింతల్లో పోషకాహారం లోపం నివారించేందుకు సంపూర్ణ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగవల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్ కాదా గోవింద కుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ పెయ్యల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న సురక్ష

ప్రజాశక్తి-కాజులూరు

జగనన్న సురక్ష శిబిరాలు శనివారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రత్నరాజు తెలిపారు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం అంద్రంగి గ్రామంలో శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

తాగునీటి కూలర్ ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపల్ కార్యాలయంలో ప్రజలకు మంచి నీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన కూలర్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, మేనేజర్ రాణి, టిపిఒ ఉమామహేశ్వరరావు, డిఇ ఆదినారాయణ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు దుగ్గుదుర్రులో గడపగడపకూ..

ప్రజాశక్తి-కాజులూరు

దుగ్గుదుర్రు గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిసి సెల్ కన్వీనర్ గుబ్బల యేసు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు స్థానిక నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

జీరో అవర్‌పై కౌన్సిల్‌లో రగడ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సమస్యలపై చర్చించేందుకు జీరో అవర్ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ వైసిపి సీనియర్ కౌన్సిలర్ పితాని కష్ణ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక మునిసిపల్ కౌన్సిల్ హాల్లో చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ప్రారంభించారు. తొలుత మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు దవులూరి సుబ్బారావు మాట్లాడారు. నూతన మున్సిపల్ కమిషనర్ జె.రామారావు తనను పరిచయం చేసుకున్నారు. అనంతరం చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ ఎజెండా చదవాలని రూలింగ్ ఇవ్వడంతో ఒక్క సారిగా వైసిపి కౌన్సిలర్‌లు పిట్టా సత్యనారాయణ, పితాని కష్ణ తదితరులు లేచి జీరో అవర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిడిపి కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు, అధికార పక్ష కౌన్సిలర్ పితాని కృష్ణ పోడియం వద్ద వెళ్లారు. దీనిపై చైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కౌన్సిల్ సమావేశం ఆద్యంతం గందరగోళ పరిస్థితుల్లో ముగిసింది.

చక్కని జీర్ణవ్యవస్థతో ఆరోగ్యం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

జీర్ణవ్యవస్థ సక్రమంగా ఉంటే మన ఆరోగ్యం బాగున్నట్లేనని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. జీర్ణకోశ వ్యాధులు వస్తే అజీర్ణం, టైఫాయిడ్, వైరల్ హెపటైటిస్, కాలేయ క్యాన్సర్ వంటివి వేధించే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు సాత్వికాహారం తీసుకోవాలని అన్నారు.

మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నాడు-నేడు పనుల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి వైద్య, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, పాఠశాల విద్య, జగనన్నకు చెబుదాం తదితర కార్యక్రమాల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కె.మాధవీలత, జెసి తేజ్‌భరత్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడారు. జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కింద 17,52,547 మందికిగాను 14,33,551 మందికి ఐడిలు రూపొందించామన్నారు. మిగిలిన వాటిని పూర్తి చేయాలన్నారు. పిహెచ్‌సిల పరిధిలో 640 మంది ఎఎన్ఎంలకు 575 మంది డేటా సేకరించామన్నారు. తీవ్ర పోషిక ఆహార లోపం ఉన్న 6 నెలల నుంచి 6 ఏళ్లలోపు పిల్లలకు బంగారుకొండ కార్యక్రమం ద్వారా గుర్తించామన్నారు. వారిని దత్తత తీసుకుని 1283 కిట్లను అందించామన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

నాడు-నేడు ఫేజ్ -2 కింద జిల్లాలో 655 స్కూల్స్‌లో వివిధ పనులు జరుగుతున్నాయన్నారు. 279 స్కూల్స్‌లో 1,410 అదనపు తరగతి గదులు, 175 కాంపౌండ్ వాల్స్, 433 మరుగుదొడ్లు, 312 వంట గదుల నిర్మాణాలు చేపట్టామన్నారు. 148 స్కూల్స్‌లో ఐఎఫ్‌పి స్క్రీన్స్, 240 టీవీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జగనన్నకు చెబుదాం కింద 2904 అర్జీలు రాగా వాటిలో 2096 పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ జి.నరసింహులు, సిపిఒ ఎ.ముఖలింగం, ఆర్ఐఒ ఎం.సుబ్రహ్మణ్యం, డిఎల్‌వి అధికారి ఎన్.వసుంధర, డిఆర్‌డిఎ పీడీ సుభాషిణి, డిఇఒ అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సక్రమంగా అందించాలి

ప్రజాశక్తి, కడియం

కడియం మండలం దుళ్లలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో సేవలను సక్రమంగా అందించాలని వినియోగదారులు కోరుతున్నారు. బ్యాంకులో సమాధానం చెప్పేవారే కరువవుతున్నారని వాపోయారు. సిబ్బంది కొరతతో బ్యాంకులో కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఉన్న సిబ్బంది కనీసం మాట్లాడడానికే కాదు, తలెత్తి చూడడానికి కూడా సమయం లేదనట్టుగా వ్యవహరిస్తున్నారు. మేనేజర్ ఉంటున్నారో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొందని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సిబ్బందిని నియమించి సేవలను సక్రమంగా అందించాలని వారు కోరుతున్నారు.

పలుకు విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సంకల్పమ్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలుకు స్పీచ్ ట్రైనింగ్, బదిరుల ఆశ్రమం పాఠశాల విద్యార్థులకు వినికిడి యంత్రాలు, పుస్తకాలు, బ్యాగ్స్, యూనిఫార్మ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిలరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ పలుకు పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఈ సంస్థలో విద్యనభ్యసించిన ఐదుగురు విద్యార్థులకు డిగ్రీ పట్టాలు పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థులు అన్నదానం చేశారు. సంస్థ నిర్వాహకులు జి.కనకదుర్గ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాడిపర్రులో 'గడప గడపకూ..'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు తెలిపారు. శుక్రవారం తాడిపర్రులో నిర్వహించి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, జడ్‌పిటిసి సభ్యులు నందిగం భాస్కరరామయ్య, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అరుణ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - గోపాలపురం

క్షేత్రస్థాయి అధికారి అరుణ 38 ఏళ్ల పాటు అందించిన సేవలు మరువలేనివని రాజమహేంద్రవరం రీజనల్ మేనేజర్ ఎం.ఆదిశేషయ్య, రైతు సంఘం అధ్యక్షులు పిన్నమనేని అన్నారు. శుక్రవారం పొగాకు బోర్డులో క్షేత్రస్థాయి అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన అరుణకు వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు పొగాకు బోర్డు పరిధిలో ఆయా వేలం కేంద్రాల్లో క్షేత్రస్థాయి అధికారిగా ఎనలేని సేవలందించారన్నారు. అరుణ రైతులకు అందుబాటులో ఉంటూ అంకితభావంతో పనిచేసేవారన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసేవారన్నారు. మెట్ట ప్రాంతంలోని 5 వేలం కేంద్రాల పరిధిలోని పొగాకు రైతులు పుష్పగుచ్ఛాలతో అభినందించి, పూలమాలలవేసి, దుశాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి అమూల్ డి.శామ్, గోపాలపురం సొసైటీ అధ్యక్షులు కూసం రామ్మోహన్ రెడ్డి, నందమూరి సత్యనారాయణ, ఇల్లురి రాము, ముల్లంగి శ్రీనివాస్‌రెడ్డి, దుగ్గిరాల రాంబాబు, కరటం రెడ్డిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

అరుణను సత్కరిస్తున్న రైతులు, సహోద్యోగులు, సిబ్బంది

నౌరోజీకి ఘనంగా నివాళి

ప్రజాశక్తి - తాళ్లపూడి

స్వాతంత్ర్య సమరయోధుడు దాదాభాయ్ నౌరోజీకి రాగోలపల్లి ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. నౌరోజీ వర్ధంతిని శుక్రవారం పాఠశాలలో నిర్వహించారు. నౌ రోజీకి గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ ఇండియా పేరు ఎలా వచ్చిందో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఉండటానికి కనీసం ఇల్లు కూడా లేకుండా ఒంటరిగా ఉంటున్న పోచవరం గ్రామానికి చెందిన వృద్ధురాలు పి.రామలక్ష్మికి నందన ఫౌండేషన్ రూ.2వేల ఆర్థిక సాయం అందించింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి దేవరపల్లి రవి మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు.

దేవరపల్లిలో జగనన్న సురక్ష సమావేశం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపిపి కెవికె.దుర్గారావు పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కృష్ణరాజు, వైసిపి మండల అధ్యక్షులు కూచిపూడి సతీష్, సర్పంచ్ కడిమి వీరకుమారి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సీతానగరం సిహెచ్‌సికి 23 పోస్టుల మంజూరు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరంలోని నూతనంగా ఏర్పాటు చేసే సిహెచ్‌సికి 23 పోస్టులను మంజూరు చేస్తూ ప్రభుత్వం జిఒ 84ను విడుదల చేసింది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఈ ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఒక సివిల్ అసిస్టెంట్ సర్జన్, స్పెషలిస్ట్ (జనరల్ మెడిసిన్), ఒక సివిల్ అసిస్టెంట్ సర్జన్ (జనరల్ సర్జరీ), ఒక సివిల్ అసిస్టెంట్ సర్జన్(ఒబిజి), ఒక సివిల్ అసిస్టెంట్ సర్జన్(పిడియాట్రిక్స్), ఒక సివిల్ అసిస్టెంట్ సర్జన్ (అనస్థీషియా), ఇద్దరు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు (జనరల్), ఒక డెంటల్ అసిస్టెంట్ సర్జన్, ఒక హెడ్ నర్సు, ఆరుగురు స్టాఫ్ నర్సులు, ఒక రేడియోగ్రాఫర్, ఒక గ్రేడ్-1 ఫార్మాసిస్ట్, ఒక గ్రేడ్-2 ఫార్మాసిస్ట్, ఒక థియేటర్ అసిస్టెంట్, ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లు, ఒక పోస్టుమార్టం అసిస్టెంట్, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఆరుగురు జనరల్ డ్యూటీ అటెండెంట్స్, ఒక ఆఫీసు సబార్డినేట్ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - దేవరపల్లి

రామన్నపాలెంలో సిసి రోడ్లు, డ్రయినేజీ నిర్మాణ పనులకు ఎంఎల్ఎ తలారి వెంకట్రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ హయాంలో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జగన్ పాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కెవికె.దుర్గారావు, ఎఎంసి ఛైర్మన్ గన్నమనే జనార్ధన్‌రావు, వైసిపి మండల అధ్యక్షులు సతీష్, సర్పంచ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతానగరం ఎస్ఐగా చిరంజీవి

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం ఎస్ఐగా కె.చిరంజీవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ తాను గతంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పామర్రు మండలంలో రెండేళ్ల పాటు పనిచేశానన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా సీతానగరం వచ్చానన్నారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటానన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

టిడిపి మినీ మేనిఫెస్టోపై ప్రచారం

ప్రజాశక్తి - నిడదవోలు

టిడిపి మినీ మేనిఫెస్టోపై శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్ 16వ వార్డులో టిడిపి నాయకులు కుందుల వీరవెంకటసత్యనారాయణ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు గూడపాటి వెంకట్రావు, నాయకులు వి.వెంకటరత్నం, టిడిపి ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అంబటి వెంకటరమణ, తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఎస్‌కె.బాబు, గుడ్ల బుజ్జి, ఎం.గంగారామ్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ శ్రీనివాస్‌నాయుడు

ఎస్‌కెఆర్ కళాశాలలో నేషనల్ స్టాటిస్టిక్స్ డే

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేషనల్ స్టాటస్టిక్స్ డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ప్రొఫెసర్ ప్రశాంత్ చంద్ర మహలనోబిస్ పుట్టినరోజును నేషనల్ స్టేటస్టిక్స్ డేగా సెలెబ్రేట్ చేసుకుంటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి మాట్లాడుతూ ప్రశాంత్ చంద్ర మహలనోబిస్ గొప్పతనాన్ని ఆయన ప్రపంచానికి అందించిన సేవలను కొనియాడారు. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ డాక్టర్. భగవాన్‌దాస్ పాల్గొని మాట్లాడారు. స్టాటిస్టిక్స్ వల్ల వచ్చే ఉద్యోగావకాశాలను వివరించారు. అనంతరం క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఐక్యు ఎసి కో ఆర్డినేటర్ డాక్టర్ బి.అనూరాధ సూర్యకుమారి, మ్యాథమెటిక్స్ విభాగాధిపతి సివి.ప్రసాద్, స్టేటస్టిక్స్ విభాగాధిపతి ఇ.కీర్తి, ఎం.వీర్రాజు, ఎంఎస్ చక్రవర్తి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు దొరబాబుకు సత్కారం

ప్రజాశక్తి- కడియం

నవోదయ ప్రవేశ పరీక్షల్లో దుళ్ల నెంబర్-1 మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. వీరికి తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయుడు అన్నం దొరబాబును శుక్రవారం గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. హెచ్ఎం గెడ్డం ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒ వి.జజపతిరాయ్ పాల్గొని మాట్లాడారు. తన 30 ఏళ్ల సర్వీసులో ఒకే పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు నవోదయలో సీట్లు పొందడం ఇక్కడే చూశానన్నారు. వైకల్యాన్ని జయించి ఉత్తమ ఉపాధ్యాయునిగా రాణిస్తున్న దొరబాబును అభినందించారు. స్కూల్ సమయం అయిపోయిన తర్వాత కూడా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. దొరబాబు మాట్లాడుతూ తనకు అన్ని విధాలా సహకరించిన హెచ్ఎం, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, గ్రామస్తులు , అధికారులు, ప్రజాప్రతినిధులు దొరబాబును, సీట్లు పొందిన విద్యార్థులను పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్, ఆవుల పద్మజ, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కంటిపూడి బాల, కంటిపూడి కిరణ్, నామాల సరోజిని పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు

ప్రజాశక్తి - నిడదవోలు

కుళాయిల ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటిని అందిస్తామని ఎంఎల్ఎ శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని సింగవరం, మునిపల్లె గ్రామాల్లో ఇంటింటికి కుళాయిల పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమల భాగ్యలక్ష్మి, సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు పెన్మత్స వెంకటలక్ష్మి, పెన్మత్స నిర్మల, సొసైటీ ప్రెసిడెంట్ పి.చందు, కార్యదర్శి కెవి.సుబ్బన్న, జడ్‌పిటిసి సభ్యులు కొయ్య సూర్యారావు, మునిపల్లె సర్పంచ్ నరేష్, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

- ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తే తగిన బుద్ధి చెబుతాం.
- అంగన్‌వాడీల పోరు యాత్రలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బేబిరాణి, సుబ్బరావమ్మ.

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, ఉండ్రాజవరం

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.బేబిరాణి, సుబ్బరావమ్మ హెచ్చరించారు. అంగన్‌వాడీల పోరుయాత్ర ముగింపు సభ శుక్రవారం రాజమహేంద్రవరంలోని కోటిపల్లి బస్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలన్నారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేయాలని చూస్తే పాలకులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయన్నారు. అందులో భాగంగానే నూతనవిద్యా విధానం పేరుతో అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాలల్లో విలీనం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌కి బడ్జెట్‌లో నిధులు కేటాయింపు తగ్గించి వర్కర్లకు, ఆయాలకు ఇవ్వాల్సినవి కూడా తగ్గిస్తున్నారన్నారు. లబ్ధిదారులకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం నాణ్యత, పరిమాణం పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తెలంగాణాలో కన్నా అదనంగా వేతనాలు ఇస్తానని జగన్ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. చిరుద్యోగుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ వారి సమస్యలను మాత్రం పరిష్కరించట్లేదన్నారు. సమస్యలు పరిష్కరించమని అడిగితే నిర్బంధాలకు గురిచేయడం సిగ్గుచేటని విమర్శించారు. మాట తప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. వేతనాలు తక్కువైనా పని ఒత్తిడి మాత్రం తీవ్రంగా ఉందన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వేతనంతో కూడిన మేటర్నరీ లీవ్‌లు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ నివ్వాలని, అధికారులు, రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, జిల్లా అధ్యక్షులు ఎం.సుందరబాబు అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.మాణిక్యాంబ, కె.బేబిరాణి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.అన్నామణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నపూర్ణ, బిఎం.మార్త, సుజాత, శారద, సునీత, రామలక్ష్మి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. తొలుత ఈ యాత్ర ఉండ్రాజవరంలో సాగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బేబిరాణి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని, డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎ.అజయకుమారి, వై.సుజాత, డి.వెంకట లక్ష్మి, అన్నపూర్ణ, సిఐటియు ఉండ్రాజవరం మండలం కార్యదర్శి వెంకటేశ్వరరావు, నాయకులు తూరుగోపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీతో కార్పొరేట్ వైద్యం

ప్రియాంక, జిల్లా ఆరోగ్యశ్రీ అధికారి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని ఆరోగ్యశ్రీ జిల్లా కో - ఆర్డినేటర్ ప్రియాంక అన్నారు. ఆమె శుక్రవారం ప్రజాశక్తితో మాట్లాడారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసపత్రుల నుంచి ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఏ ఒక్క లబ్ధిదారునికీ అన్యాయం జరుగకుండా వైద్యం అందేలా చూస్తానన్నారు. ఎప్పటికప్పుడు తమ సేవలు మెరుగుపరుచుకునేందుకు ఆరోగ్యశ్రీ టీమ్, ఆరోగ్య మిత్రల సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు. చిన్న నాటి నుంచి డాక్టర్ కావాలనేది తన కోరికని, దానికోసం కష్టపడి చదివానన్నారు. హౌస్ సర్జన్‌గా చేరి ఎమర్జెన్సీ స్కిల్స్ నేర్చుకొని అనంతరం రూరల్ ప్రాంతాల్లో డాక్టర్‌గా సేవలందించానని తెలిపారు.ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్‌గా సేవలందించడం ఆనందంగా ఉందన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

డాక్టర్స్ డే
ప్రత్యేక అనుబంధం
1 జులై 2023, 8 పేజీలు

తూర్పుగోదావరి జిల్లా | కాకినాడ జిల్లా | డా|| బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

Advt.feature

వైద్యరంగాన కలికితురాయి బిసి రాయ్

సమాజంలో ఉన్న వృత్తులూ దేనికదే ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. వైద్య వృత్తి మాత్రం మిగితా వాటికి భిన్నంగా పవిత్రమైనదిగా చెప్పవచ్చు. ఎందుకంటే మరణపు చవిరింటచులదాకా వెళ్లిన వారి ప్రాణం నిలిపే శక్తి వైద్యునికే ఉంది. ఈ ప్రాణదాతల కోసం కేటాయించినదే 'డాక్టర్స్ డే'. మన సంప్రదాయాలు, సంస్కృతుల్లో భాగంగా పండగలు ఎలా నిర్వహించుకుంటున్నామో అలాగే ప్రత్యేక దినోత్సవాలను జరుపుకోవాల్సిన అవసరం ఉంది. వీటి ద్వారా గత స్మృతులను గుర్తు చేసుకుని దినోత్సవాల ప్రాధాన్యతను భావితరాలకు స్ఫూర్తిగా అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. మానవసేవే పరమావధిగా సాగే వైద్యవృత్తిలో ఎంతగా సేవానిరతి కలిగి ఉంటే అంతటి గొప్ప వైద్యునిగా గుర్తింపు లభిస్తుంది. అలాంటి వారు చరిత్రలో చిరస్థాయిలో నిలిచి కీర్తిపొందుతారు. అలాంటి వ్యక్తే డాక్టర్ బిదన్ చంద్రరాయ్(బిసి రాయ్). మన దేశంలో వైద్య రంగానికి ఎనలేని సేవలందించారు. వైద్య రంగానికే వన్నె తెచ్చారు. ఆయన జన్మదినం, మరణించిన వరోజు ఒకేతేదీ కావడం గమనార్హం. అదే జూలై 1. ఆయన సేవలకు గుర్తుగా ఆ రోజున డాక్టర్స్ డేను నిర్వహించుకుంటున్నాం.

వార్త 4, 5లో



"మీ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోండి.. దాని వల్ల మీరు ఏ రంగంలో పని చేసినా మీదైన ఒక ముద్ర వేయగలిగే అవకాశం ఉంటుంది."
- బిసి రాయ్..

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో
సాయి ప్రవంతి హాస్పటల్స్
శ్రీకృష్ణ ఆర్థోపెడిక్ హాస్పటల్ ప్రాంగణంలో
సుబ్రహ్మణ్యేశ్వర గుడి వీధి, కాలేజి రోడ్, అమలాపురం
ఫోన్: 08856-235703, సెల్: 9615155999

డా|| యర్రంశెట్టి వి.రావు
M.B.B.S., M.D., FIPM
(Anaesthesiologist Intensivist & Pain Physician)

డా|| టి.సాయి ప్రవంతి
M.B.B.S., (KGH, Vizag)
M.S.OBG (GGH, KKD)
స్త్రీల మరియు ప్రసూతి వైద్య నిపుణుకు

డా|| నివీన్ ఆచారి
M.B.B.S., D.Ortho
ఎముకల, కీళ్ళ వైద్య నిపుణులు

Departments
- OBSTETRICS • GYNAECOLOGY • PAEDIATRICS
- ORTHOPAEDICS • GENERAL SURGERY
- TRAUMA, EMERGENCY & CRITICAL CARE

24/7 Emergency Services

మా ప్రత్యేకతలు
- నార్మల్ డెలివరీ, పెయిన్ లెస్ డెలివరీలు
- హైరిస్క్ ప్రెగ్నెన్సీ, సిజేరియన్ డెలివరీలు
- సంతానలేమికి, PCOD చికిత్సలు
- లాప్రోస్కోపీ, హిస్టెరోస్కోపి సర్జరీలు
- హిస్టరెక్టమీలు
- అన్ని రకముల స్త్రీల సమస్యలకు చికిత్సలు
- పిడియాట్రిక్ సేవలు
- జనరల్ సర్జరీలు
- యాక్సిడెంట్ మరియు ట్రామా
- ఎమర్జెన్సీ & ICU కేర్

24 గంటల ఫార్మశీ అత్యవసర కేసులు 24 గం||లు చూడబడును

వైద్యులే ప్రాణదాతలు

ఎంత పని ఒత్తిడిలో ఉన్నా రోగిన రక్షించడమే తమ ముందున్న ప్రధాన కర్తవ్యంగా భావిస్తారు వైద్యులు. కొన్ని సందర్భాల్లో కుటుంబ సభ్యులకు సైతం దూరంగా ఉండావాల్సిన పరిస్థితి వారిది. రోగాలతో మూలుగుతున్నా.. మృత్యువుతో పోరాడుతున్నా... వారిని అమ్మలా... నాన్నలా.. తోబుట్టువులా.. అక్కున చేర్చుకుని సేవలందిస్తారు. అందుకే వృత్తిలో దేనికదే ప్రాధాన్యత ఉన్నప్పటికీ వైద్య వృత్తికి ప్రత్యేకమైన స్థానం ఉంది. ఎందుకంటే మనిషి ప్రాణాలను కాపాడే అవకాశం, అందుకు తగ్గ శక్తిసామర్థ్యాలు వైద్యులకు మాత్రమే ఉంటాయి. అందుకే వారు ప్రాణదాతలుగా మిగిలారు. జూలై 1న నిర్వహించుకునే వైద్యుల దినోత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ నేపథ్యంలో వైద్యుల సేవలు, వైద్యరంగంలో వచ్చిన మార్పులు, గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

4, 5లో..



Apollo HOSPITALS KAKINADA
NABH ACCREDITED

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ కోసం చూస్తున్నారా..?

Looking for Kidney Transplant..?
Get Evaluated by Our Top Notch **Kidney Transplant Team**

Apollo Hospitals Kakinada Launches
KIDNEY TRANSPLANT SURGERY

మరింత సమాచారం కోసం సంప్రదించండి :
99496 88808, 80088 22003

Apollo Hospitals Kakinada - Tel : 0884 2345 700 |
For Emergency : 9949711066 | www.apollokakinada.com

చిన్నారులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అంధులకు రక్షగా సాయి శంకర్ నేత్రాలయ

ప్రజాశక్తి-ఏలేశ్వరం

సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అన్నారు. అటువంటి కన్నుకు రక్షణగా నిలుస్తోంది. సాయి శంకర్ నేత్రాలయం. ఏలేశ్వరంలో 1999లో సాయి శంకర్ నేత్రాలయం ప్రారంభించారు. గత 23 సంవత్సరాల నుంచి ఏజెన్సీ, మైదాన ప్రాంతాలకు చెందిన 150 గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వేలాది మందికి ఆపరేషన్లు చేయించారు. రాజానగరం జిఎస్ఎల్, వేమగిరి పరమహంస వంటి అనేక ఆసుపత్రుల్లో క్యాటరాక్ట్ (కంటి శాస్త్ర చికిత్సలు) చేయించడంతోపాటు కంటికి సంబంధించిన వ్యాధులు, వాటి చికిత్సపై అవగాహన శిబిరాలు ఉచితంగా నిర్వహించి పలువురు మన్ననలు పొందిన వైద్యుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు. ఏలేశ్వరం. రాజవొమ్మంగి. అడ్డతీగల, గంగవరం మండలాల నుంచి వచ్చే రోగులందరికీ సరసమైన ధరల్లో వైద్య సేవలు అందించారు. ఇప్పటికే సుమారు లక్ష మందికి ఉచితంగా పరీక్షల నిర్వహించి పదివేల మందికి పైగా మందులు, కళ్ల జోళ్లు అందజేయడంతో పాటు అవసరమైన వారికి ఆపరేషన్లు చేయించారు. ఏలేశ్వరంలో సాయి శంకర్ నేత్రాలయం ద్వారా తక్కువ ధరలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్న ఘనత డాక్టర్ నాగేశ్వరావుకు దక్కుతుంది. అదునాతన పద్ధతుల్లో కంప్యూటర్ పరీక్షలు నిర్వహించి వైద్యం అందించడం సాయి శంకర్ నేత్రాలయం ప్రత్యేకత. అన్ని వేళల్లో చికిత్సలు అందిస్తూ అవసరమైన వారికి కళ్లజోళ్లు అందించటం, మందులు అందించడంలో సాయి శంకర్ వైద్యులు ముందుంటారని ప్రజల నమ్మకం. ప్రస్తుత ఆహారపు అలవాట్లు దుమ్మూ ధూళి పర్యావరణ మార్పుల వల్ల చిన్నతనం నుంచీ కంటి సంబంధ వ్యాధుల బారిన పడుతున్న ప్రస్తుత తరుణంలో సాయి శంకర్ నేత్రాలయం రోగుల పాలిట కల్పతరువుగా మారింది. ఒకవైపు కంటి వైద్య సేవలు అందిస్తూ, మరోవైపు లయన్స్ క్లబ్ ద్వారా సేవలు అందిస్తున్నందుకు స్థానికులు ప్రజాప్రతినిధులు ఆయనను అభినందిస్తున్నారు.

కంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కంటి వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కంటిలో నలుసు పడగానే నడపకుండా సమీపంలోని వైద్యుని సంప్రదించాలి. కళ్లను కాపాడుకోవాలి. కళ్లలోని బాహ్యాపొర (కార్నియా) నల్ల గుడ్డు, గాజుపొర చాలా ముఖ్యమైనవి. ఇది ట్రాన్స్‌పరెంట్ పొర దీన్ని చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలి. గ్లైకోమా, డయాబెటిస్, రెటీనోపతి తదితర కంటి వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి.

- డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు,కన్సల్ట్ ఆప్రోమెట్రిస్ట్, డిఒఎ, బిఒపిటిఎ, సాయిశంకర్ నేత్రాలయం, ఏలేశ్వరం

కంటి శస్త్రచికిత్స చేయించుకున్న వృద్ధులు

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

చొప్పెళ్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సువర్చల

ప్రజాశక్తి - ఆలమూరు

ఇంటి పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల నివారణ సాధ్యపడుతుందని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సువర్చలా నాయుడు అన్నారు. మండలంలోని చొప్పెల్ల పిహెచ్‌సి పరిధిలోని 9 గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. నిత్య జీవితంలో చేసే కొన్ని అశ్రద్ధ పనుల వల్ల రోగాల బారిన పడతామన్నారు. వాటిని గుర్తుంచుకొని దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.

సాయి స్రవంతిలో అన్నిరకాల వైద్యసేవలు

ప్రజాశక్తి - అమలాపురం

కుటుంబంలో ఎవ రికి ఏ అనారోగ్య సమస్య వచ్చి నా అన్ని రకాల వైద్య సదుపా యాలు ఇప్పుడు అమలా పురం పట్టణంలో ఒకే ఆస్పత్రిలో లభిస్తున్నాయి. అమలాపురం పట్టణం స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి వీధిలో ఉన్న శ్రీకృష్ణ ఆర్థోపెడిక్ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి స్రవంతి ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి మల్టీ స్పెషాలిటీ సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. అర్హత అనుభవం కలిగిన వైద్య సిబ్బందితో నర్సింగ్ సిబ్బంది నిరంతర పరివేక్షణలో అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను రోగులు సాయి స్రవంతి ఆసుపత్రిలో పొందవచ్చని ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సాయి స్రవంతి తెలిపారు. మానవసేవే పరమావధిగా ఎంతో సేవా నిరతి కలిగిన వైద్యులు డాక్టర్ వైవి.రావు, డాక్టర్

డాక్టర్ వైవి.రావు

డాక్టర్ టి.సాయిస్రవంతి

టి.సాయి స్రవంతిల పర్యవేక్షణలో ఆసుపత్రిలో అన్ని రకాల అనారోగ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం సాయి స్రవంతి ఆసుపత్రిలో లభిస్తుంది.

అందుబాటులో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ఆధునిక కాలంలో వయస్సు సంబంధం లేకుండా అత్యధికులు క్యాన్సర్ బారిన పడుతున్నారు. క్యాన్సర్ వ్యాధి సోకిందని తెలుసుకునే సమయానికే రోగికి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటాడు అలా ప్రాణాపాయ స్థితికి చేరకుండానే క్యాన్సర్ ను తొలిదశలో గుర్తించేందుకే ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు డాక్టర్ స్రవంతి తెలిపారు. మహిళలకు వచ్చే సర్వికల్ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ వంటి వాటిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా తగిన చికిత్స తీసుకుని ఆరోగ్యంగా జీవించొచ్చు అని అంటున్నారు సాయి స్రవంతి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ స్రవంతి తెలిపారు. నార్మల్ సిజేరియన్ డెలివరీలు పెయిన్ లెస్ డెలివరీలు ఆస్పత్రికి ప్రత్యేకత. హై రిస్క్ ప్రెగ్నెన్సీ, పిసిఒడి సమస్యలు, సంతానలేమికి సైతం ఇక్కడ వైద్య సాయం అందిస్తున్నారు.

నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి

పెదపల్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ భవాని శంకర్

ప్రజాశక్తి - ఆలమూరు

నివాసాల వద్ద నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని పెదపల్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి.భవానిశంకర్ అన్నారు. తమ పిహెచ్‌సి పరిధిలో 9 గ్రామాలున్నాయన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఆరోగ్యంపై అధిక శ్రద్ధ పెట్టాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వల్లో దోమలు చేరి లార్వా వృద్ధి చెందుతుందన్నారు. తద్వారా అనారోగ్యాలకు గురవుతామని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే సొంత వైద్యం కాకుండా వెంటనే ఆసుపత్రిలో వైద్యుడిని సంప్రదించాలని సూచించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ గోపి రామ్

ప్రజాశక్తి - ఆలమూరు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి.గోపిరామ్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణం రోజుకో రకంగా ఉంటుందన్నారు. ఒకవైపు వర్షాలు, మరో వైపు ఎండల నేపథ్యంలో ప్రజలు వ్యక్తిగత భద్రత పాటించాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. నిల్వనీటిలో దోమలు వృద్ధి చెందుతాయన్నారు. దోమల వల్లే పలు రోగాలు ప్రబలుతాయన్నారు. దోమల కుట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

అంటువ్యాధులకు ఆవాసం వర్షాకాలం

డాక్టర్ చల్లా రవికుమార్

ప్రజాశక్తి-మండపేట

వర్షాకాలం అంటు వ్యాధులకు ఆవాసం లాంటిదని హోమియో వైద్యులు డాక్టర్ చల్లా.రవికుమార్ అన్నారు. అంటు వ్యాధులు సోకినపుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఆయన 'ప్రజాశక్తి'కి వివరించారు. వర్షాకాలంలో వచ్చే మార్పులతో వైరస్‌లు, బ్యాక్టీరీయాలు అధికంగా వ్యాప్తి చెందుతాయి. తాగునీరు, ఆహారం కలుషితం కావడం వల్ల వాతావరణంలో అంటు వ్యాధుల వ్యాప్తిచేసే క్రిము లు వ్యాప్తి చెందడం వల్ల అంటువ్యాధులు సంభ విస్తాయి.

అంటు వ్యాధుల రకాలు

ఈ కాలంలో సహజంగా వ్యాపించే వ్యాధుల్లో టైఫాయిడ్, అతిసారవ్యాధి, విషజ్వరాలు, మలేరియా, విరోచనలు సాధారణ జలుబు, ఫ్లూజ్వరం ముఖ్యమైనవి.

వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి

వర్షాలు విస్తారంగా కురిసినపుడు నీరు కలుషితమవుతుంది. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన, చెత్త, వ్యర్థ పదార్థాలు జనవాసిత ప్రాంతాల్లో వేయడం, తాగునీటి సరఫరా పైపుల నిర్వహరణ సరిగ్గా లేనప్పుడు మురుగునీరు కలవడంతో తాగునీరు కలుషితమవుతోంది. బహిరంగ ప్రదేశాల్లో ఈగలు, కీటకాలు వాలిన ఆహారాన్ని తీసుకోవడం, వర్షంలో తడవడంతో పాటు రోగనిరోధకశక్తి పెంచే అవసరమైన మేర పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల ఈ వ్యాధులు సంభవిస్తాయి.

జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి

తగినంత జాగ్రత్తలు పాటించడం ద్వారా వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నుంచి రక్షణపొందవచ్చు.

1) వర్షాకాలంలో కాచి చీల్లార్చిన నీటిని తాగాలి.

2) అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉండే బహిరంగ ప్రదేశాల్లోని ఆహార పదార్థాలు తీసుకోవద్దు.

3) ఆరు బయటకు వెళ్లే వారు, ప్రయాణాలు చేసే వారు విధిగా గొడుగులను వాడాలి.

4) వర్షం నుంచి రక్షణకు ప్రత్యేక దుస్తులను ధరించాలి.

5) జలుబు, జ్వరం సోకినపుడు విశ్రాంత తీసుకోవాలి.

6) వ్యాధి నివారణ కోసం మందులు వాడటంతో పాటు పోషకాహారం కలిగిన సూప్స్, ఆహారాన్ని తీసుకోవాలి. జలుబు సోకిన వారు ఇతరులకు వ్యాపించకుండా చేతి రుమాళ్లు వాడటంతో పాటు ఇతరులకు దూరంగా ఉండాలి. ఈ కాలంలో వచ్చే విషజ్వరాలు పట్ల అశ్రద్ధ చేయకుండా వైద్యుని సంప్రదించాలి. వ్యాధులు నుంచి రక్షణ కోసం ముందు జాగ్రత్తగా వ్యాధుల నివారణకు వ్యాధినిరోధక టీకాలు, మందులు వాడటం ఉపయోగకరంగా ఉంటుంది.

సామాజిక ఆరోగ్యం

1) ఈ కాలంలో వచ్చే వ్యాధుల్ని అదుపు చేయడానికి ప్రభుత్వ ఆరోగ్యశాఖ, పరిపాలన శాఖలు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా పనిచేయడం అవసరం.

2) దోమలు, క్రిమ, కీటకాలు పెరిగే మురుగునీటి గుంటలు పూడ్చించడం, బ్లీచింగ్ చల్లాలి.

3) తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి.

4) బహిరంగ ప్రదేశాల్లో చెత్త, వ్యర్థాలు చేరకుండా చూడటం, తద్వారా వ్యర్థాలు కుళ్లడం వలన వచ్చే వ్యాధుల నుంచి ప్రజలను కాపాడుకోవచ్చును.

హోమియో మందులు

5) దోమలు, ఈగలు, పందులు, కీటకాల వల్ల వ్యాపించే అన్ని వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు అధికారులు,పాలకులు చర్యలుచేపట్టాలి. ఈ వ్యాధుల గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి.

6) అంటువ్యాధులు వ్యాపించినపుడు సంబంధిత అధికారులు స్పందించిమెడికల్ క్యాంపుల నిర్వహించాలి.

7) మలేరియా, విషజ్వరాలు ఏటా వ్యాపించే ఏజన్సీ ప్రాంతాల్లో ముందస్తుగా రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

హోమియో వైద్యం

ఈ కాలంలో వచ్చే జలుబు, ఒంటి నొప్పులు, జ్వరాలకు హోమియోపతి వైద్యంలో రూస్టాక్సు-30 అనే మందు 6 మాత్రలు చొప్పున 3 పూటలు 3 రోజుల పాటు వాడాలి. జలుబు, దగ్గు, తలనొప్పి, ఒంటి నొప్పులు, ఫ్లూ లక్షణాలు పోలిన జ్వరం సోకినప్పుడు పై విధంగా జెల్సిమియ-30 అనే మందును వాడాలి. వాంతులు, విరోచనాలు సంభవించినప్పుడు ఆర్సెనికం ఆల్బం-30 అనే మందును పైవిధంగా వాడాలి. వ్యాధి లక్షణాలు తీవ్రంగా ఉన్నప్పుడు దగ్గరలో ఉన్న వైద్యున్ని సంప్రదించడం చాలా అవసరం.

చిన్నపిల్లల వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

చంటి పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ బి.విజయ శేఖర్

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ వర్షాకాలం సీజన్లో చంటి పిల్లలకు వచ్చే వ్యాధుల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి చంటి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి.విజయ్ శేఖర్ ప్రజాశక్తితో అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా వర్షాకాలంలో వాతావరణంలో తేమ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల క్రిములు, కీటకాలు, బ్యాక్టీరియాలు ఎక్కువగా వృద్ధి చెందుతాయి. అంతేకాక వర్షాకాలంలో నీరు పేరుకుపోయి నిలవ ఉండడం వల్ల కూడా లార్వా, దోమలు, ఈగలు వృద్ధి చెందుతాయి. వర్షాకాలంలో పేరుకుపోయిన చెత్తను తొలగించక పోయినా వ్యాధిని కలిగించే క్రిములు పెరుగుతుంటాయి. ఈ కాలంలో పిల్లలకు విరేచనాలు, డయేరియా వంటి వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం వల్ల ఆహార పదార్థాలు జాగ్రత్తగా భద్రపరచకపోవడం వల్ల ఈగలు ముసిరి వ్యాధులు వస్తుంటాయి. వర్షాకాలంలో బయట దొరికే ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా వ్యాధులు ప్రబలుతాయి. శుభ్రత లేని ఆహారం, శుభ్రం చేయకుండా ఫలాలు తినడం వల్ల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ వర్షాకాలంలో డెంగ్యూ, చికెన్ గున్యా, డయేరియా వల్ల జలుబు, దగ్గు, జ్వరాలు వస్తుంటాయన్నారు. పలు సందర్భాల్లో ఈ వ్యాధులు ప్రాణాంతకంగా మారుతాయని హెచ్చరించారు. తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పి, తలనొప్పి, వాంతులు విరేచనాలు తదితర లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ నేపథ్యంలో వ్యాధిని నిర్ధారించడానికి సరిపడా రక్తపరీక్షలు చేయించుకుని వైద్యులను సంప్రదించి తగు చికిత్స తీసుకోవాలని సూచించారు.

వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వర్షాకాలంలో వ్యాధులు ఎక్కువగా ఆహారం, తాగు నీటి ద్వారా వస్తాయి. ఇందువల్ల వేడిగా ఉన్న ఆహార పదార్థాలు తినాలి. తినే ఆహార పదార్థాలను శుభ్రం చేసి తీసుకోవాలి. బయట దొరికే ఆహార పదార్థాలు తినకూడదు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. దోమలు రాకుండా జాగ్రత్తలు వహించాలి. ఆహారం తినే ముందు, తిన్న తర్వాత, కాలకత్యాలు తర్వాత చేతులను శుభ్రంగా సబ్బుతో కడుగుకోవాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. బావులలో బ్లీచింగ్ పౌడర్ను కలుపుకొని వాడుకోవాలి. ఇంటి లోపల, ఇంటి బయట డ్రైనేజీ వ్యవస్థలో నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలి.

తల్లి పాలు శ్రేయస్కరం

బిడ్డ పుట్టిన తరువాత మొదటి నెల నుంచి ఒక సంవత్సరం నిండే వరకు మనం ఇచ్చే ఆహారం వారి ఆరోగ్యానికి బలమైన పునాది వేస్తుంది. తల్లి పాలను మించిన ఔషధం, పోషణ మరెందులోనూ లేదు. పాప వయసును బట్టి తల్లి పాలతో పాటు ఇతర ఆహరం ఇవ్వడం వల్ల వారిలో పోషకాహార లోపాలని నివారించవచ్చు. సాంప్రదాయపరంగా ఆచరించే అలవాట్లకు తోడుగా మరికొన్ని శాస్త్రీయమైన పద్ధతులు పాటించటం వల్ల వారికి సంపూర్ణ పోషణ, ఆరోగ్య రక్షణ అందించగలుగుతాం. అప్పుడే పుట్టిన బిడ్డకు మూడు నెలలు వయసు వచ్చే వరకు కేవలం తల్లి పాలను మాత్రమే పట్టించాలి. మంచి నీళ్లు కూడా ఈ దశలో ఇవ్వకూడదు. తల్లి పాలలో పాపకి కావాల్సిన ద్రవాలు పోషకాలు అందుతాయి కాబట్టి మంచి నీళ్లు కానీ మరి ఏ ఇతర ద్రవాలు కానీ ఇవ్వడం వల్ల పిల్లలకు అజీర్తి కలిగి ఆరోగ్య సమస్యలు, పోషకాహార లోపం రావచ్చు. చాలా మంది పాపకు మూడు నెలలు నిండగానే ఘనాహారం ఇవ్వడానికి ఇష్టపడతారు. ఒక వేళ మీరు సెరిలాక్ వంటి ఆహారం అందించాలనుకున్నా బిడ్డకు జీర్ణించుకొనే సామర్థ్యం ఉన్నప్పుడు మాత్రమే ఒక చెంచాడు సెరిలాక్తో మొదలుపెట్టి నెమ్మదిగా పరిమాణం పెంచండి. ఆహారంలో అరవయి శాతం వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఉండేలా చూడాలి.

మంత్రి వనిత, ఎంఎల్ఎ చంటిబాబుతో డాక్టర్ సౌమ్య

వైద్య వృత్తి గౌరవ ప్రదమైనది

వైద్య వృత్తి ఎంతో గౌరవ ప్రదమైది. అందుకే నేను దీన్ని ఎంచుకున్నాను. వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు. తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు తరువాత దేవునిగా భావించేది వైద్యులనే. అందుకే వైద్యో నారాయణో హరి అంటారు. నేను 2012లో ఏలేశ్వరం సిహెచ్సిలో వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించాను. 2019 వరకూ అక్కడే పనిచేశాను. అనంతరం గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్, డ్రాయింగ్ ఆఫీసర్గా బాధ్యతలు స్వీకరించాను. ఈ సమయంలో వైద్యసేవలను విస్తృత పరిచేందుకు కృషి చేశాను. ఇన్, అవుట్ పేషెంట్ సేవలు ఏడాదికి 15వేలు ఉండగా వీటిని గతేడాది 45వేలకు విస్తరించాం. 2,700 ఇన్ పేషెంట్ సేవలు, 60 నార్మల్ డెలివరీలు చేశాం. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో లక్ష్యాలను పూర్తిస్థాయిలో పూర్తిచేసేందుకు కృషి చేశాను. జిల్లాలో గల 126 పిహెచ్సిల్లో మొదట 5 స్థానాల్లో నిలిపి, అధికారుల మన్ననలను పొందాం. గణతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును పొందాను. శిథిలావస్థకు చేరిన ఆసుపత్రి భవనం స్థానంలో నూతన భవనం కోసం కృషి చేశాను. ఎంఎల్ఎ సహకారంతో నూతన భవనం నిర్మించాం. ఇటీవలే హోం మంత్రి తానేటి వనిత, ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు చేతుల మీదుగా ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించుకున్నాం. మంత్రి, ఎంఎల్ఎకు కృతజ్ఞతలు.

- డాక్టర్ ఐనాల సౌమ్య, పిహెచ్సి వైద్యాధికారి, గండేపల్లి

వైద్యసేవల్లో ఆదర్శనీయం సూరిబాబు

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

తీర ప్రాంత గ్రామాల్లో పిఎంపి వైద్యులుగా వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. మామిడి సూరిబాబు. మూడు పర్యాయాలు పిఎంపి మండల అధ్యక్షునిగా కూడా ఆయన సేవలందించారు. తన తోటి పిఎంపిలకు సలహాలు సూచనలు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరప్రాంత గ్రామంలో ఎక్కువమంది మత్స్యకారులే ఉంటారు. 1995 నుంచి నేటి వరకు పేదలకు డబ్బులతో సంబంధం లేకుండా వైద్యం అందిస్తున్నామని మామిడి సూరిబాబు తెలిపారు. 28 ఏళ్ల సుదీర్ఘ వైద్య సేవల్లో ఎన్నో ఆటుపోట్లు చవి చూశానని ఆయన అన్నారు. గతంలో రక్షిత మంచి నీరు లేని సమయంలో ఉప్పాడ గ్రామంలో డయేరియా, మలేరియా అనేక వైరల్ ఫీవర్లు వచ్చేవని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆ సమయంలో పిఎంపి వైద్యులుగా రోగులకు వైద్యం అందించానని గుర్తు చేసుకున్నారు. మత్స్యకారులకు తనకు తెలిసిన మేరకు వైద్య సేవలు అందించే వాడినని, రోగుల పరిస్థితిని బట్టి మెరుగైన వైద్యం అందించాలంటే దగ్గరుండి కాకినాడకు తీసుకెళ్లే వాడిని అని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు తీర ప్రాంత గ్రామస్తులకు వైద్య సేవలు అందించాలనే దృక్పథంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. ఇంటి వద్దనే కాకుండా మంచానికై పరిమితమై ఉన్న రోగుల కోసం వారి ఇళ్లకే వెళ్లి వైద్యం అందిస్తామని తెలిపారు. ఉప్పాడ ప్రజలు, తోటి పిఎంపిలు సహకారంతో మరింత వైద్యం అందించే దిశగా తన ఇంటి వద్దే సాయి రామ్ క్లినిక్ పేరుతో 24 గంటలు వైద్యం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం వారంలో రెండు రోజులు కాకినాడ నుంచి ప్రత్యేక వైద్యులను తీసుకొచ్చి వైద్యం అందించే దిశగా ప్రయత్నం సాగిస్తున్నానని పేర్కొన్నారు. అలాగే సింధు మెడికల్ స్టోర్ అండ్ జనరల్ స్టోర్ నిర్వహిస్తూ పేదలకు అతి తక్కువ ధరలకే మందులను అందిస్తున్నానని తెలిపారు. పరిస్థితి విషమంగా ఉన్న రోగులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్, విశాఖపట్నం కెజిహెచ్, సెవెన్ హిల్స్ ఆసుపత్రులకు తీసుకువెళ్లి అతి తక్కువ సొమ్ములతో దగ్గర ఉండి వైద్య సేవలు అందించే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. వైద్య వృత్తిలో ఉన్న వారిని రోగులు దేవుడితో సమానంగా చూస్తారని అలాంటిది డబ్బులకు ఆశించకుండా వారిని కాపాడాల్సిన బాధ్యత ఉందని తాను నమ్ముతానన్నారు. 29వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా జికెం కాంప్లెక్స్లో శ్రీ సాయిరాం పేరుతో మరో క్లినిక్ని ఏర్పాటు చేశానని తెలిపారు.ఉప్పాడ ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ క్లినిక్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. డబ్బులతో సంబంధం లేకుండా అనారోగ్యంతో వస్తే మెరుగైన వైద్యం అందించేందుకు ఎప్పుడూ ముందుంటున్నాను అంటున్నారు ఆయన.

సూరిబాబు దంపతులను సత్కరిస్తున్న పిఎంపి అసోసియేషన్ సభ్యులు

పశువుల వ్యాధులపై అప్రమత్తత

చేబ్రోలు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ హిమజ

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఈ వర్షాకాలం సీజన్లో పశువులకు వ్యాపించే వ్యాధులు పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని గొల్లప్రోలు మండలం చేబ్రోలు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ హిమజ సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె ప్రజాశక్తి ఇంటర్వ్యూలో పలు అంశాలను వివరించారు.

గొర్రెలు, మేకలు, గేదెలు, ఆవుల్లో ఇటీవల కాలంలో బ్రూసెల్లోసిస్ అనే వ్యాధి ఎక్కువగా వ్యాప్తి చెందుతోందన్నారు. బ్యాక్టీరియా వల్ల వచ్చే ఈ వ్యాధి బ్రీడింగ్ సీజన్లో సంక్రమిస్తుందని తెలిపారు. దీంతో పశువుల ఆసుపత్రుల్లో ఈ వ్యాధి రాకుండా మూడు నుంచి 6 నెలల లోపు దూడలకు రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని తెలిపారు. పొట్టేలు, పోతుల జాతుల్లో ఇన్ఫెక్షన్ వల్ల ఈ బ్యాక్టీరియా వద్ధి చెందుతుందన్నారు. ఈ నేపథ్యంలో పొట్టేళ్లు ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు వహించాలన్నారు.

బ్రూసెల్లోసిస్ వ్యాధి సంక్రమిస్తే పశువులు ఈనికల్లో తేడాలు వస్తాయన్నారు. గొట్టిపోతులుగా మారతాయన్నారు. అటువంటి పశువుల పాలను పూర్తిస్థాయిలో కాచుకుని తాగకపోతే మనుషులకు కూడా ఈ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. స్త్రీలలో గర్భం సమస్యలు ఎక్కువవుతాయన్నారు. జూలై 1 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి ఫిబ్రవరి వరకు ప్రభుత్వం జాతీయ వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా బ్రూసెల్లోసిస్ వ్యాధికి, గాలికుంటు వ్యాధికి ఉచితంగా టీకాలు వేస్తుందని తెలిపారు. ఈ వర్షాకాలం సీజన్లో పచ్చిక బయళ్లలో జలగ గుడ్లు తినడం వల్ల నిలవ ఉన్న నీరు తాగడం వల్ల జలగ వ్యాధి వస్తుంది. దీంతో రైతులు తప్పనిసరిగా అక్రిక్లోజేనైడ్ ద్రావకం నోటి ద్వారా తాగించాలి. ఈ సీజన్లో ప్రతి పశువుకీ రైతులు ఈ ద్రావకం తాగించాలన్నారు. గొంతు వాపు వ్యాధి కలుషితమైన నీరు, ఆహారం తినడం వల్ల పశువులకు ఈ కాలంలో వ్యాప్తి చెందుతుంది. దీని వల్ల ఊపిరితిత్తులు పాడవుతాయి. రైతులు దగ్గరలో ఉన్న పశువుల ఆసుపత్రికి తీసుకువెళ్లి సరైన వైద్యం చేయించుకోవాలి. జులై 6న పెంపుడు కుక్కలకు రాబిస్ వ్యాధి రాకుండా టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. అన్ని పశు వైద్య ఆసుపత్రులలో ఈ టీకాలు ఉచితంగా వేస్తారు. కుక్కలు పెంపకం దారులు ఈ వ్యాక్సిన్ లను తప్పనిసరిగా వేయించుకోవాలి.

పేదల వైద్యుడు పెద్దిరాజు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామంలో ఆర్ఎంపి వైద్యుడు పెద్దిరాజు పేదల వైద్యునిగా పేరొందన్నారు. ఆయన 17 ఏళ్ల క్రితం భీమవరం నుంచి గండేపల్లి వచ్చారు. ఆర్ఎంపిగా వైద్యసేవలు ప్రారంభించారు. ఆనతి కాలంలోనే మంచి హస్తవాసి ఉన్న వైద్యునిగా పేరొందారు. ప్రజలతో వరుసలు కలుపుతూ తలలో నాలుకగా కలిసిపోయారు. ఎవరికైనా, ఏ సమయంలోనైనా ఎటువంటి అనారోగ్య సమస్య వచ్చినా అందరూ ఆయన వద్దకే పరుగులు తీస్తారు. ఒక వేళ రోగికి మెరుగైన వైద్యమందించాలంటే దగ్గరుండి రాజమహేంద్రవరం, కాకినాడ ఆసుపత్రులకు తీసుకెళ్లి వైద్యమందిస్తారు. రోడ్డుపై ఎటువంటి ప్రమాదం జరిగినా తక్షణమే స్పందిస్తారు. ప్రథమ చికిత్స చేసి ప్రాణాపయం నుంచి తప్పించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తారు. ఇటీవల కరోనా సమయంలో కూడా ప్రాణాలను తెగించి కరోనా రోగులకు వైద్యం అందించారు. గండేపల్లి జాతీయ రహదారిపై రాత్రి, పగలు సమయాల్లో ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరిగినా వారికి ఫస్ట్ ఎయిడ్ చేయడమే కాకుండా దగ్గరుండి యోగా క్షేమాలు చూసిన సందర్భాలు అనేకం. ఏడాది క్రితం జరిగిన ప్రమాదంలో ఆయన రెండు చేతులూ విరిగిపోయాయి. అయినప్పటికీ కోలుకున్న అనంతరం తిరిగి పేదలకు వైద్యసేవలు అందిస్తున్నారు. ఐదేళ్ల క్రితం జాతీయ రహదారిపై రాత్రి సమయంలో లారీ బోల్తాపడి 16 మంది మృతి చెందారు. ఆ సమయంలో ఆర్ఎంపి పెద్దిరాజు చేసిన సేవలు మరువలేనివి.వారికి చికిత్స చేయడమే కాకుండా, సిమెంట్ బూడిదలో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీయడంలో అప్పటి ఎస్ఐ, పెద్దిరాజులు చేసిన కృషి అమోఘం. ఆ సేవలకు గ్రామస్తులు, ఎస్ఐ ఆయన్ని సన్మానించారు. వైద్యమే కాకుండా ప్రజా సేవలోనూ ఆయన ముందుంటారు. స్వామి వివేకానంద యూత్ పేరిట యువకులను ఉత్తేజపర్చి అనేక ప్రజాసేవలో ముందుకు నడిపేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ పెద్దిరాజును స్ఫూర్తిగా తీసుకుని ప్రజావైద్యసేవలు చేయాలని పలువురు కోరారు.

వైద్యం అందిస్తున్న పెద్దిరాజు

వైద్యరంగాన కలికితురాయి... బిసి.రాయ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రతి ఏడా జులై ఒకటో తేదీన డాక్టర్స్ డే నిర్వహించుకుంటున్నాం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవలను గుర్తి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అనుక్షణం ఆరోగ్యాన్ని, శారీరక, మానసిక స్థయిర్యాన్ని అందించే డాక్టర్లకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. ఆ ప్రాణాతలు పోసే ఊపిరితో గుండెల నిండుగా కృతజ్ఞతలు నింపుకుని పదేపదే గుర్తు చేస్తూ ఉండేందుకు వారికోసం ప్రపంచమంతా ఒక రోజు కేటాయించింది.అందే డాక్టర్స్ డే.

డాక్టర్స్‌డే చరిత్ర

జార్జియాలోని విండార్‌లో డాక్టర్ చార్లెస్ బి.తల్మండ్ గొప్ప వైద్యుడు. ఆయన రోగుల కోసం చేస్తున్న సేవలను చూసి ఆయన భార్య బ్రౌన్‌తల్మండ్ ఆశ్చర్యపోయింది. డాక్టర్లు రోగుల కోసం తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి నిరంతరం వారు పడుతున్న తపన, చేస్తున్న సేవలుకు గుర్తుగా వారి గౌరవార్థం సంవత్సరంలో ఒక రోజును కేటాయించింది. వారి సేవలను మననం చేసుకుంటూ కృతజ్ఞతగా శుభాకాంక్షలు చెప్పాలని భావించింది. విండార్‌లో 1933 మార్చి 30న తొలి డాక్టర్స్‌డేను పాటించారు. ఆరోజున గ్రీటింగ్ కార్డులు పంపడం, అసువులు బాసిన డాక్టర్లకు పూలతో నివాళులర్పించడం ద్వారా తొలి డాక్టర్స్‌డేను నిర్వహించారు. యుఎస్‌లో 1958 మార్చి 30న డాక్టర్స్‌డే పాటిస్తూ ప్రతినిధుల సభ తీర్మానించింది. మార్చి 30వ తేదీని నేషనల్ డాక్టర్స్‌డేగా పాటించాల్సిందిగా 1990 అక్టోబర్ 30న జార్జిబుష్ చట్టం చేశారు. మన దేశంలో ప్రతి ఏడా జూలై 1న నేషనల్ డాక్టర్స్ డే పాటిస్తున్నాం. ప్రముఖ వైద్యులు బిదన్‌చంద్ర రాయ్ గౌరవార్థం ఈ రోజును నిర్ణయించారు. ఆయన 1882 జూలై 1న బిహార్‌లోని పాట్నా జిల్లా బకింపూర్‌లో జన్మించారు. తండ్రిపేరు ప్రకాష్ చంద్ర, బిసి రాయ్ 14వ ఏటే తన తల్లిని కోల్పోయారు.

అవివాహితుడైన డాక్టర్ బిసి.రాయ్ తన ఆస్తులతో పాట్నాలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు దానిని అంకితం చేశారు. 1909-11 మధ్య ఇంగ్లాండ్‌లో వైద్యవిద్యను పూర్తి చేశారు. 1811లో భారతదేశానికి వచ్చి కలకత్తాలోని మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా చేరారు. జాదవ్‌పూర్ టిబి హాస్పటల్, ఆర్‌జి.బార్ మెడికల్ కాలేజ్, కమలా నెహ్రూ ఆసుపత్రి, విక్టోరియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్ వంటి వైద్య, ఆరోగ్య సంబంధిత సంస్థలను నెలకొల్పి వాటి ద్వారా అపారమైన సేవలందించారు. 1926లో మహిళలు, పిల్లల కోసం ప్రత్యేకంగా చిత్తరంజన్ సేవాసదన్ పేరుతో వైద్యశాలను ఏర్పాటు చేశారు. మహిళల కోసం నర్సింగ్ శిక్షణా సంస్థను ఏర్పాటు చేశారు.

1922-28 మధ్య కలకత్తా మెడికల్ జర్నల్‌కు సంపాదకీయ బాధ్యతలు నిర్వర్తించారు. 1928లో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, కలకత్తా మేయర్‌గా, 1942లో కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్సలర్‌గా, 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. విద్యా, వైద్య రంగాల్లో ఆయన సేవలకుగా 1944లో డాక్టరేట్ పొందారు.

రాజకీయరంగం ప్రవేశం

1925లో రాయ్ రాజకీయ రంగప్రవేశం చేశారు. బారక్‌పూర్ అసెంబ్లీ నుంచి పోటీ చేశారు. 'గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్'గా పేరొందిన సురేంద్రనాథ్ బెనర్జీపై గెలుపొందారు. 1948 జనవరి 13న పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా పదవి చేపట్టారు. 1961 ఫిబ్రవరి 4న ఆయన్ని భారతరత్న వరించింది. భారత ప్రభుత్వం 1962 జూలై 1న ఆయన గౌరవార్థం డాక్టర్స్ డేగా నిర్వహించాలని ప్రకటించింది.

1976 నుంచి వివిధ రంగాల్లో సేవలందించిన వారికి డాక్టర్ బిసి రాయ్ పేరుమీద అవార్డులను ప్రదానం చేస్తున్నారు. నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు డాక్టర్ బిసి.రాయ్ ఆదర్శప్రాయులు ఆ మహానుభావుని ఆదర్శాలను నేటి వైద్యులు ఆచరించాలని కోరుకుంటున్నాం.

వైద్యులే ప్రాణదాతలు

ఔను! వైద్యులు ప్రాణదాతలే... సంపాదించిన జ్ఞానంతో సాటి మనిషిని కాపాడగలికే శక్తి సామర్థ్యాలు కేవలం వైద్యులకే ఉంటాయి. అందుకే కనిపించని దేవుళ్ల కన్నా వారు గొప్పవారుగా కీర్తించబడుతున్నారు. గడిచిన రెండేళ్లలో కరోనా కష్టకాలంలోనైనా, నేటి సీజనల్ వ్యాధులు, రోడ్డు ప్రమాదాల నుంచి ఆరోగ్యాన్ని, ప్రాణాలను రక్షించగలుగుతున్నారు. ఈ విషయంలో రాత్రి, పగలు అనే తేడా లేదు. పేద, ధనిక అన్న తారతమ్యం అంతకన్నా కనిపించదు. ఎంత పని ఒత్తిడిలో ఉన్నా రోగిని రక్షించడమే తమ ముందున్న ప్రధాన కర్తవ్యంగా భావిస్తారు. కొన్ని సందర్భాల్లో కుటుంబ సభ్యులతో గడిపే అవకాశాలను సైతం కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రోగాలతో మూలుగుతున్నా.. మృత్యువుతో పోరాడుతున్నా... వారిని అమ్మలా... నాన్నలా.. తోబుట్టువులా.. అక్కున చేర్చుకుని సేవలందిస్తారు. అందుకే వృత్తులో దేనికదే ప్రాధాన్యత ఉన్నప్పటికీ వైద్య వృత్తికి ప్రత్యేకమైన స్థానం ఉంది. ఎందుకంటే మనిషి ప్రాణాలను కాపాడే అవకాశం, అందుకు తగ్గ శక్తిసామర్థ్యాలు వారికి మాత్రమే ఉంటాయి. ఇటువంటి పరిస్థితుల్లో జూలైన 1న నిర్వహించుకునే వైద్యుల దినోత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ నేపథ్యంలో వైద్యసేవలు, వైద్యరంగంలో వచ్చిన మార్పులు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

విశ్వవ్యాప్తంగా కరోనా కరాళనృత్యం చేస్తున్న వేళ లక్షలాది మంది ప్రాణాలను కోల్పోయారు. కోట్లాది మంది వైరస్ బారిన పడ్డారు. వీరందరికీ వైద్య సేవలందించడంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకం. కరోనా వైరస్ ఒక అంటువ్యాధి అని తెలిసినా ప్రాణాలకు తెగించి సేవలందించిన త్యాగమూర్తులు కొందరు అశువులు బాసిన తీరు జిల్లా వ్సాఉలను దిగ్భ్రాంతికి గురిచేసింది. నేటి పరిస్థితుల్లో వైద్యవృత్తి కత్తిమీద సాములా మారింది. ముఖ్యంగా ప్రభుత్వాసుపత్రుల్లో జనాభా నిష్పత్తిగి అనుగుణంగా వైద్యులు లేరు. ఉన్న కొద్ది మంది వైద్యులే అన్ని రకాల సేవలూ అందించాల్సి వస్తోంది. వైద్యులునిరంతరం విద్యార్థులు వంటివారు. వైద్యరంగంలో అనేక మార్పులు వస్తున్నాయి. కొత్తకొత్త ఆవిష్కరణలను ఆకలింపు చేసుకుంటూనే రోగులకు అందుకనుగుణమైన వైద్యసేవలను అత్యంత ఓర్పు, సహనంతో అందిస్తుంటారు. అధ్యయనం తగ్గితే రోగులకు న్యాయం చేయలేని పరిస్థితి. ఇందుకోసం ఎంతో మంది వైద్యులు నిరంతరం హోం వర్కు, టీం వర్కు వంటి పద్ధతిని అవలంభిస్తుంటారు. ఇలాంటి పని ఒత్తిడిలో రోగులు లేదా వారి బంధువులతో మాట్లాడినప్పుడు చిరాకుపడినా, పరాకు వహించినా కొంత మంది దాడులు, దౌర్జన్యాలకు ప్పాడుతున్నారు. ఇలాంటి ఘటనలు వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రోగుల నుంచి తమ ఆరోగ్యానికి హాని ఉంటుందని తెలిసీ వారిని చేరదీసి వైద్య సేవలు అందించేందుకు ఏమాత్రం వెనుకాడనిది వైద్యులు మాత్రమే. సాటి రక్త సంబంధీకులే పట్టించుకోని ఈ రోజుల్లో రోగులను వెన్నుతట్టి ఆరోగ్యం కుదుట పడుతుందంటూ కుశల ప్రశ్నలతో ధైర్యం చెప్పే వైఉద్యలను ఎంత గౌరవించినా తక్కువే. ఇలా ్రబుత్వ వైద్యులు నిత్యం పనిభారంతో నలిగిపోతుంటే అటు ప్రయివేటు వైద్యులు ఆప్తులుగా మారుతున్నారు. ప్రభుత్వ విధానాల వల్ల సంబంధిత ఆసుత్రుల్లో తగిన మందులు, లేదా వైద్యపరికరాలు, లేబొరెటరీలు వంటివి అందుబాటులో లేకపోవడం వల్ల ప్రయివేటు నర్సింగ్ హోమ్‌లను ఆశ్రయించక తప్పడం లేదు. ఫీజులు, బిల్లుల సంగతి కాస్త పక్కనపెడితే రాత్రి, పగలు అన్న తేడా లేకుండా అందుబాటులో ఉండడం గొప్పవిషయమే. రోగి ఎలాంటి స్థితిలో వచ్చినా వారు వైద్యసేవలు అందదించేందుకు సిద్ధంగానే ఉంటారు. అందుకే వైద్యులను ప్రాణదాతలు అంటారు.

మరింత మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తితో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతాదేవి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

గోదావరి జిల్లాలతో పాటు విశాఖ జిల్లా ప్రజలకు ఆరోగ్య ప్రదాయినిగా సేవలు అందిస్తున్న కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో రోగులకు మరింతగా మెరుగైన వైద్య మందేలా ఒపి సేవలను అందిస్తున్నామని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతాదేవి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె ప్రజాశక్తితో ఆమె మాట్లాడారు. గతంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఒపి సేవలు అందేవి. మే నెల నుంచి మధ్యాహ్నం తర్వాత 3 నుంచి 4 గంటల వరకూ అన్ని విభాగాల్లో ఈ సేవలు అందిస్తున్నాం. ఈవినింగ్ ఒపి సేవలు పెంచడం ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా దూరప్రాంతాలకు చెందిన రోగులకు ఈ సౌకర్యం బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. పలు సందర్భాల్లో రావడం ఆలస్యం కావడం వల్ల ఆ రోజు నిరాశ చెందే పరిస్థితి ఉండేదని, ఇక నుంచి అటువంటి ఇబ్బందులు లేకుండా ఒపి సేవలు అందుతున్నాయన్నారు. క్యూలలో ఇబ్బందులు పడకుండా ఎంత సమయం అయినా నిలుచుని సంబంధిత వైద్యునికి చూపించుకుని వెళ్లే వెసులుబాటు కల్పించామన్నారు. దీర్ఘకాలిక రోగులు రక్త పరీక్షలు చేసుకుని అదే రోజు ఫలితాలు తీసుకుని వైద్యునికి చూపించుకుని మందులు తీసుకుని ఇళ్లకు వెళ్లే అవకాశం ఏర్పడిందని చెప్పారు. ప్రతిరోజు మూడు వేలకు మందికి పైగా రోగులకు వైద్య సేవలను అందిస్తున్నామని, అత్యవసర విభాగాల్లో క్షతగాత్రులకు వెనువెంటనే వైద్య సేవల్ని అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా జారీ అయ్యేలా చర్యలు తీసుకున్నామని, చివరి పేషెంట్‌ని కూడా చూసి వెళ్లే లాగా వైద్యులను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. త్వరలో ఎంఆర్ఐ స్కానింగ్ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. సిటీ స్కాన్ పరీక్షలు రోజుకి 70 నుంచి 100 స్కానింగ్‌లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్డియాలజీ వైద్యుని అందుబాటులో ఉంచామని, అత్యవసర విభాగంలో ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ కూడా అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారన్నారు. అతి త్వరలోనే యాంజియోగ్రామ్ చేసే ల్యాబ్ అందుబాటులోకి రానుందన్నారు. సురక్షితమైన తాగునీరు, ఆహారం అందిస్తున్నామని, కరెంట్ కోతల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా జనరేటర్లను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
నిత్యం ప్రజల కొరకు, ప్రజాశ్రేయస్సు కోరుతూ, రేయింబవళ్ళు శ్రమిస్తున్న జిల్లా ఉన్నతాధికారులకు, మండల వైద్య అధికారులకు, ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Dr. K.GOWTHAMI MBBS
Dr. Y.SRIRAM MBBS
PHC STAFF
Rajapudi

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
శ్రీ సాయిరామ్ క్లినిక్
ఎం.సూరిబాబు
ఉప్పాడ జెటీ రోడ్డు, వాటర్ ట్యాంక్ ప్రక్కన
యు.కొత్తపల్లి
గత 30 సం॥ల నుండి తీరప్రాంతమైన ఉప్పాడ ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తు...
ముందుకు వెళ్తూ... పిల్లలకు ప్రత్యేక వైద్యులతో వారంలో మూడు రోజులపాటు
డా॥ ఎస్.శేఖర్‌రెడ్డి గారితో ప్రత్యేక వైద్యం అందించబడుతుంది.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
పెరవలి మండలం అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, వైద్యులకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
కేతా త్రిమూర్తులు
సర్పంచ్, ముక్కామల
పెరవలి మండలం, తూ॥గో॥జిల్లా
వేండ్ర శ్రీనివాస్
వైస్ ఎం.పి.పి.
పెరవలి మండలం, తూ॥గో॥జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, వైద్యులకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
ప్రజాశక్తి శ్రేయోభిలాషి
పిఠాపురం, కాకినాడ జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
కిరణ్ పిల్లల ఆసుపత్రి
OP TIMINGS:
Morning: 9:30 AM to 2 PM
Evening: 5:30 PM to 8 PM
Cell: 9966776696
కావ్య కంటి ఆసుపత్రి
అడ్రస్: ఎల్.ఐ.సి. ఆఫీసు వెనుక, సాయినగర్, తుని, కాకినాడ జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో ...
సత్య చిల్డ్రన్ & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
0884-2354666
ఐశ్వర్య ప్రియ స్కాన్ సెంటర్

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో ...
SHANKAR MULTI SPECIALITY DENTAL CLINIC
శంకర్ దంత వైద్యశాల
Sri Ram Nagar, Bhunugudi Jn. KAKINADA-533 003
Contact: (0884) 2378494 (Cl) / Cell: 97048 45680, 98498 13397
Dr.M.SHANKAR MDS Dental & Oral Surgeon Reg. No. 539 Spl. in Cosmetic Dentistry
Dr.G.KRISHNA TEJA BDS, MDS Dental Surgeon & Prosthodontist Reg. No. A21498 Cell: 63014 01355
(శంకర్ డెంటల్ క్లినిక్ ప్రక్కన) సెల్: 73860 23058

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రం
గోపాలపురం, తూ॥గో॥జిల్లా
హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
అన్నదేవరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
డాక్టర్స్ డే దినోత్సవం సందర్భంగా వైద్యాధికారులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
ప్రజాశక్తి శ్రేయోభిలాషులు
కాకినాడ రూరల్ మండలం

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రజాశక్తి శ్రేయోభిలాషి
పిఠాపురం

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
రామా నర్సింగ్ హోమ్
RR ఫార్మసీ
గౌతమి నగర్-1, SBI ఎదురు రోడ్డు, కొత్తపేట, పిన్: 533 223

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో ...
Akshay CRANIOFACIAL SURGERY & PATHOLOGY CENTER
Blue Star Complex, Upstairs Apollo Pharmacy Building, Bhanugudi Jn. Kakinada. Ph. 0884-2340779, 92470 74446

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
డా॥ డి.వి.సత్యం వైద్యాధికారి
డా॥ ఎం.స్వందన వైద్యాధికారిణి
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో ...
SURYA MULTI SPECIALITY HOSPITAL
మచ్చా గంగాధరరావు (M.G.R), ఫౌండర్ & ఛైర్మన్
డా॥ సురేష్ బాబు ఎమర్జెన్సీ మెడిసిన్
తాళ్ళరేవు బైపాస్, తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
నిత్యం ప్రజల కొరకు, ప్రజాశ్రేయస్సు కోరుతూ, రేయింబవళ్ళు శ్రమిస్తున్న జిల్లా ఉన్నతాధికారులకు, మండల వైద్య అధికారులకు, ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Dr. M.RAJASEKHAR, MBBS
Dr. G.VIJAY VISHNU, MD
PHC STAFF
Katravulapalli

హృదయం.. జరభద్రం

అప్రమత్తంగా ఉంటే గుండెపోటు నుంచి రక్షణ

మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం తప్పనిసరి

మనిషి శరీరంలో అతి ముఖ్యమైంది గుండె. ఇప్పటి రోజుల్లో మాత్రం వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు వస్తోంది. సెకనులో వచ్చే గుండెపోటు మనిషి ప్రాణాలను తీస్తుంది. గుండెపోటు సంభవించడానికి ముందు కొన్ని సంకేతాలు కనపడతాయి. వాటిని జాగ్రత్తగా గమనిస్తే హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఆ లక్షణాలేంటనేది తెలుసుకుందాం.

గుండెపోటు రావడానికి ముందు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవుతుంటుంది. ఛాతీలో నొప్పిగా ఉండటంతోపాటు చిన్న చిన్న పనులకే అలసిపోతుంటారు. నీరసానికి గురవుతారు. కొద్దిసేపు నడిచినా ఆయాసం వస్తుంటే గుండెకు సంబధించిన సమస్యగా చూడాలి. ఎటువంటి ఇబ్బంది ఉన్నప్పటికీ వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. మంచి ఆహారం తీసుకోవడంతోపాటు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే గుండెపోటు నుంచి దూరమవ్వొచ్చు. గుండె సంబంధిత సమస్యలకు చెక్ చెప్పాలంటే ప్రతిరోజూ వ్యాయామం తప్పని సరింది. ప్రాణాయామం, ధ్యానం, యోగా వంటివి చేస్తుండాలి. గుండెకు నిరంతరం రక్తం సరఫరా అవుతుండాలి. సరఫరాలో ఏమాత్రం చిన్న లోపం కనిపించినా గుండెపోటుకు గురవుతారు. కొవ్వు పేరుకుపోవడంవల్లే గుండెకు రక్త సరఫరా నిలిచిపోతుంది. రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల గోడల్లో కొవ్వు పేరుకుపోవడంతో రక్తం ప్రవహించే మార్గం కుచించుకుపోయి గుండెకు రక్తసరఫరా నిలిచిపోతుంది. ఫలితంగా గుండె కండరాలకు ఆక్సిజన్, పోషకాలు అందక కండరాలు చచ్చుబడి గుండె పోటు వస్తుంది.

జిమ్ చేస్తున్నప్పుడు, నిద్రలో వున్నప్పుడు, ఇతర పనులు చేస్తున్నప్పుడు హార్ట్ ఎటాక్ వచ్చిన సందర్భాలు కోకొల్లలు. ఛాతీలో నొప్పి రావడంతోపాటు అజీర్ణం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఆహారం సరిగా తీసుకోకపోవడం, ఒకేచోట ఎక్కువ సేపు కూర్చోవడంలాంటివి గుండెపోటుకు కారణాలయ్యే అవకాశం ఉంది. కొంతమందికి గ్యాస్ట్రిక్, అసిడిటీ వల్ల కడుపు నొప్పి వస్తుంది. కడుపు మధ్య భాగంలో సంభవించే మంట, వచ్చే నొప్పి గుండెజబ్బులకు కారణమవుతాయి.

సిగరెట్ స్మోకింగ్..

సిగరెట్ స్మోకింగ్ అలవాటు ఇటీవల ఎక్కువైంది. ఫ్యాషన్‌గా యువకులు సిగరెట్ స్మోకింగ్ చేస్తూ తమ ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేసుకుంటున్నారు. సిగరెట్‌లో ఉండే రసాయనాలు రక్తాన్ని చిక్కగా చేస్తాయి. అలా చిక్కగా మారడం వలన సిరలు, ధమనుల లోపలి గోడల్లో గడ్డలను ఏర్పడుతాయి. ఇలా గడ్డలు సిరలు, ధమనుల్లో గడ్డ కట్టి రక్తప్రవాహాన్ని అడ్డుకోవడం వలన గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. ఇది ఆకస్మిక మరణానికి కూడా దారి తీస్తుందని గుర్తించాలి. సిగరెట్ స్మోకింగ్ అలవాటును మానుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

అధిక రక్తపోటు..

అధిక రక్తపోటు స్థాయిలను అదుపులో పెట్టుకోవడంపై ప్రతీ ఒక్కరూ దష్టిపెట్టాలి. ఇది గుండెకు ఎంతో ప్రయోజనకారి అని గుర్తించాలి. అధిక రక్తపోటు వచ్చినప్పుడు ధమనులు సాగేలా అవుతాయి. ఇలా ధమనులు సాగడం వల్ల గుండెకు ఆక్సిజన్, రక్తం ప్రవాహాన్ని తగ్గిస్తుంది. ఫలితంగా గుండెపోటుకు దారితీస్తుంది. అందుకని అధిక రక్తపోటు లేకుండా జాగ్రత్తపడాలి. రక్తపోటును తగ్గేందుకు సాయపడే ఆహారాలను నిత్యం తింటూ ఉండాలి.

అధిక కొలెస్ట్రాల్..

శరీరంలో కొలెస్ట్రాల్ ఉండాలి. కానీ చెడు కొలెస్ట్రాల్ ఉండటం వలన గుండె ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ఒక వ్యక్తి శరీరంలో పేరుకుపోయే చెడు కొలెస్ట్రాల్ ఆ వ్యక్తిలో గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. అధిక కొలెస్ట్రాల్ ధమనలు గోడల్లో పేరుకుపోయి రక్త ప్రవాహం సాఫీగా జరగకుండా అడ్డుకుంటుంది. ఫలితంగా గుండెకు రక్తం సరఫరా తగ్గిపోయి ఆక్సిజన్ సరిగా అందక గుండెపోటు వచ్చే అవకాశాలుంటాయి. అందుకని మనం నిత్యం తీసుకునే ఆహారాల ద్వారా మంచి కొలెస్ట్రాల్ మాత్రమే శరీరానికి అందేలా చూసుకోవాలి.

డయాబెటిస్..

శరీరంలో అధిక చక్కెరల మోతాదులు కూడా గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తంలోకి అధిక మొత్తంలో చక్కెరలు రక్తనాళాలు, నరాలను దెబ్బతీస్తాయి. గుండెకు రక్తం సరఫరా కాకుండా అడ్డుకోవడమే కాకుండా ఆక్సిజన్, పోషకాలను సరఫరా చేయకుండా అడ్డుకుంటుంది. ఫలితంగా గుండె పనితీరుపై ప్రభావం చూపి మందగించి గుండెపోటుకు గురవుతుంది.

ఊబకాయం లేదా అధిక బరువు..

శరీరం అధిక బరువు కారణంగా ధమనుల్లో కొవ్వు ప్రదార్థాలు పేరుకుపోయేందుకు దారితీస్తుంది. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు దెబ్బతిన్నట్లయితే అది గుండెపోటుకు దారితీయవచ్చు. అందుకని శరీరం అధిక బరువును లేదా ఊబకాయాన్ని నివారించుకునేలా చూసుకోవాలి. అధిక బరువును అధిగమించే ఆహారాలను తీసుకుంటూ ఊబకాయాన్ని నివారించుకుంటూ గుండె ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు.

శారీరక శ్రమ..

బిజీ బిజీ జీవితాల కారణంగా శారీరక శ్రమ కరవైపోతున్నది. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక శ్రమ ఉండాలన్నది గ్రహించాలి. నిత్యం కనీసం అర్ధ గంట సైపైనా వ్యాయామం చేయడం అలవర్చుకోవాలి. జిమ్‌కే వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంట్లోగానీ, తోటపని గానీ చేస్తూ గడపాలి. కరోనరీ హార్ట్ సంబంధ మరణాల్లో దాదాపు 35 శాతం శారీరక శ్రమ లేకపోవడం వల్లనే అని అంచనా వేస్తున్నారు. సరైన ఆహారం తీసుకోవడం ఒక్కటే సరిపోదు. దానితోపాటు శరీరానికి తగిన శ్రమను కూడా అందించడము కూడా ముఖ్యమే అని ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోవద్దు.

శరీరాన్ని బలహీనపరిచే రక్త హీనత

స్త్రీలలో, పిల్లల్లో కనపడే ముఖ్యమైన బలహీనత రక్తం తక్కువగా ఉండడం. దీన్నే ఎనిమియా లేదా రక్తహీనత అంటాచరు. ఇది ముఖ్యంగా మూడు కారణాల వలన వస్తుంది.

పౌష్టికాహార లోపం – ఐరన్ (ఇనుము ధాతువు) కలిగిన ఆకుకూరలు (తోటకూర, గోంగూర) బెల్లం, మాంసాహారంలోను ఎక్కువ నిల్వలుంటాయి. ఇవి కలిగిన ఆహారం సమతుల్యంతో తీసుకోకపోవడం.

రక్తం నష్టపోవడం – స్త్రీలు ఋతుస్రావం ద్వారా, పిల్లలు కడుపులో నత్తల ద్వారా, క్రమేపి రక్తాన్ని కోల్పోయి, రక్తహీనతకి గురి అవుతారు.

రక్తం తయారీలో అవరోధం – జబ్బుల వలన ఉదా. మలేరియా, రక్తంలోని ఎర్ర కణాలు ధ్వంసం అయి మరల పెరగవు. దీంతో రక్తం తయారవక రక్తహీనత కనపడుతుంది.

రక్తహీనత లక్షణాలు

1) నాలుక, కనురెప్పలలోపలి భాగాలు పాలిపోవడం, 2) అలసట, 3) చికాకు, 4) ఆకలి లేకపోవడం, 5) మైకం, కళ్ళు తిరగడం, 6) అరచేతుల్లో చెమట, 7) చేతుల గోళ్ళు వంగి గుంటలు పడడం 8) పాదాలలో నీరు చేరడం, 9) చిన్న పిల్లల్లో అయితే చదువులో అశ్రద్ధ, ఆటల్లో అనాసక్తి, నీరసం.

రక్త హీనత అంటే ఏమిటి?

మన శరీరంలోని రక్తం ఎర్రగా ఉండడానికి కారణం అందులోని హీమోగ్లోబిన్ అనే పదార్థం. ఇది తయారవడానికి మాంసకత్తులతో పాటు ఇనుము అనే పోషక పదార్థం ముఖ్యంగా అవసరం. మన శరీరంలో హీమోగ్లోబిన్ పరిమాణం ఒక మోతాదులో ఉంటుంది. ఉదాహరణకు మగవారిలో ప్రతి 100 గ్రాముల రక్తంలో 13 గ్రాములు, ఆడవారిలో 12 గ్రాములు, 6 సంవత్సరంలోపు పిల్లల్లో 11 గ్రాములు, గర్భిణీ స్త్రీలలో 11 గ్రాములు, బాలింతలలో 12 గ్రాములు, 6 నుండి 12 సం.ల లోపు పిల్లలలో 12 గ్రాములు ఉండాలి. ఒకవేళ హీమోగ్లోబిన్ మోతాదు ఈ విలువల కన్నా తగ్గితే రక్త హీనతతో వారు బాధపడుతున్నట్లు పరిగణించవచ్చు.

రక్తహీనతకు (అనీమియా) గురైన వ్యక్తి శరీ రంలో ఎర్ర రక్త కణాలు (రెడ్‌బ్లడ్‌సెల్స్– ఆర్ బిసి– లేదా ఎరిత్రోసైట్స్) సంఖ్య తగ్గిపోతుంది. రక్త పరీక్షలో ఆర్‌బిసి కౌంట్ ద్వారా రోగి రక్తంలో ఎన్ని ఎర్రరక్తకణాలున్నాయనే విష యాన్ని తెలుసుకోవచ్చు. రక్తంలో ఎర్ర రక్త కణాల సంఖ్య 38 శాతం నుంచి 48 శాతం వరకూ ఉంటుంది. ఆర్‌బిసి లో ఆక్సిజన్‌ను తీసుకునివెళ్లే కణాలను హీమో గ్లోబిన్ అంటారు.

ఆరోగ్యవంతుల్లో హీమోగ్లోబిన్ ఒక డెసి లీటర్‌కు 12 గ్రాములుంచి 16 గ్రాముల మధ్య ఉంటుంది. ఆర్‌బిసి కౌంట్ ఒక మైక్రోలీటర్‌కు 4.4నుంచి 5.8 మిలియన్ల వరకూ ఉంటుంది. ఆర్‌బిసిలోని హీమోగ్లోబిన్ ఆక్సిజన్‌ను శరీరంలోని అన్ని భాగాలకు తీసుకువెళుతుంది. ఆక్సిజన్ రవాణా వ్యవస్థగా ఎర్ర కణాలు ఉపకరిస్తాయి. ఆక్సిజన్ శరీరానికి ఇంధనంగా ఉపయోగపడుతుంది.

రక్తహీనతకు గురైన వ్యక్తిలో అవసరమైన స్థాయిలో ఎర్ర రక్త కణాలు ఉండవు. ఫలితంగా శరీరానికి అవసరమైన ఆక్సిజన్ అందదు. రోగి ఎంతో అలసట పొందడం, చివరకు శ్వాస తీసు కోవడానికి కూడా కష్టపడాల్సి వస్తుంది. రక్తహీనతతో బాధపడుతున్న వ్యక్తులు తమలో శక్తి పూర్తిగా నశించిపోయినట్లు భావిస్తారు . ఆర్‌బిసి లలో ఉన్న హీమోగ్లోబిన్ కణాల నుంచి కార్బన్ డై ఆక్సైడ్ అనే వ్యర్థ పదార్థాన్ని సేకరించి, ఊపిరితిత్తులకు అందజేస్తుంది. ఊపిరితిత్తులు ఈ వ్యర్థపదార్థాన్ని విసర్జిస్తాయి.

శరీరంలో ఉండే ఎరిత్రోప్రోటీన్ అనే హార్మోన్ బోన్ మారోను ఉత్తేజపరిచి, ఎర్ర రక్తకణాల సంఖ్యను నియంత్రించేలా చేస్తుంది. శరీరంలో ఉండే దాదాపు మొత్తం ఎరిత్రోప్రోటీన్‌ను మూత్రపిండాలు ఉత్పత్తి చేస్తాయి. అక్కడినుంచి ఎరిత్రోప్రోటీన్ బోన్‌మారోకు చేరుతుంది. ఇక్కడే ఎర్ర రక్తకణాలు తయారవుతాయి. ఒక వ్యక్తి మూత్రపిండాల వ్యాధికి గురైన ప్పుడు మూత్రపిండాలు అవసరమైన స్థాయిలో ఎరిత్రోప్రోటీన్‌ను ఉత్పత్తి చేయలేవు. ఎరిత్రోప్రోటీన్ లేకుండా, బోన్‌మారో తగి నంత సంఖ్యలో ఎర్ర రక్తకణాలను తయారు చేయలేవు. ఫలితంగా శరీరావసరాలకు సరిపో యేంత ఆక్సిజన్ అందదు. మూత్రపిండాలు విషపదార్థాలను, ద్రవాలను శరీరంనుంచి తొలగిస్తాయి. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న వారిలో ఈ పని డయాలిసిస్ ద్వారా కొంత జరుగుతుంది. కాని, ఎరిత్రోప్రోటీన్‌ను తయారు చేయడం మాత్రం మూత్రపిండాల వ్యాధికి గురైన ప్పుడు సంభవం కాదు.

రక్త హీనత ఎవరిలో ఎక్కువగా కనబడుతుంది?

గర్భిణులు, బాలింతలు, 15–45 సం.వయస్సు గల స్త్రీలు, 11 ఏళ్లలోపు పిల్లల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటుంది. అయితే మగవారిలో కూడా రక్తహీనత చోటుచేసుకోవడం అసాధారణం కాదు.

రక్త హీనత వల్ల కలిగే దుష్పరిణామాలు

బలహీనత, గర్భస్రావం, తక్కువ బరువుతో బిడ్డ పుట్టడం, పుట్టిన బిడ్డ లేదా తల్లి చనిపోవడం, పనిచేసే సామర్థ్యం తగ్గుదల, రోగాలు తేలికగా వెంటవెంటనే రావడం, చదువులో వెనుకపడడం, ఎక్కువసేపు పనిచేయలేకపోవడం, ఆటలు ఆడలేకపోవడం మొదలైనవి.

రక్తహీనతను నివారించడం ఎలా?

రక్తహీనతను నివారించడానికి భారత ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఒక ప్రజారోగ్య కార్యక్రమాన్ని చేపట్టింది. రక్తహీనతకు తేలికగా గురికాగల గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ఉపకేంద్రం ద్వారా ఇనుమున్న ఎర్రగోలీలు (ఐరన్, ఫోలిక్ ఆసిడ్ మాత్రలు) ఉచితంగా ఇవ్వబడుతున్నాయి. ఈ గోలీలను గర్భిణులు 6వ నెల మొదటి నుండి 100 రోజుల పాటు, బాలింతలు చనుబాలు ఇస్తున్నంత కాలం లేదా 100 రోజుల పాటు, 11 సం. వయస్సులోపున్న రక్తహీనతగల పిల్లలు సంవత్సరంలో కనీసం 100 రోజులపాటు క్రమం తప్పకుండా రోజుకొక్కగోలీ చొప్పున తీసుకోవడం వల్ల వారి శరీరానికి పూర్తి రక్తపుష్టి చేకూరుతుంది. ఈ మాత్రలు తీసుకొనేవారి మలం నల్లబడడం, వికారం కల్గడం సహజం. కాబట్టి భయపడవలసిన అవసరం లేదు. ఆకుకూరలు రక్తహీనత నివారణకు సులభమైన ఉపాయం

చికిత్సా విధానం :

చిన్న పిల్లలకి పొట్టపురుగుల మందు ఇవ్వాలి. మల విసర్జన తరువాత చేతులు సబ్బుతో తోముకునేలా అలవాటు చేయించాలి. ఇనుము ఎక్కువగా ఉండే ఆహారం (ఆకుకూరలు, పొట్టుతోటి ధాన్యాలు, మాంసాహారం) తీసుకునేట్లు చేయాలి. యుక్త వయస్సు నుండి సంతానం పొందు వయసు మధ్యలో మహిళలకు ఎఎన్ఎం. సహాయంతో ఉచితంగా లభ్యం అయ్యే ఐరన్, పోలిక్ యాసిడ్ మాత్రలు ఇవ్వాలి.

ఇనుము ఎక్కువగా వుండి, సులభంగా లభించి, చవకగా అందరికీ అందుబాటులో ఉండే అన్ని రకాల తాజా ఆకుకూరలు అంటే తోటకూర, పుంటికూర, పాలకూర, మెంతి కూర, బచ్చలి కూర, గంగబాయిల కూర రోజూ తీసుకోవడం వల్ల రక్తహీనత రాకుండా చూసుకోవచ్చు. ఇవేగాక ఖరీదైన ఎండినపండ్లు, అంటే బాదం, జీడిపప్పు, ఎండు ఖర్జూర్, మాంసం, కాలేయం వంటి పదార్థాల్లో కూడా ఇనుము పుష్కలంగా లభిస్తుంది. వీటితోపాటు, రోజూ తీసుకొనే ఆహారంలో మొలకెత్తిన పప్పుధాన్యాలు విటమిన్ సి ఎక్కువగా వుండి నిమ్మ, ఉసిరి, జామ లాంటివి కలిపి తీసుకోవడం ద్వారా రక్తహీనత రాకుండా చూసుకోవచ్చు.

రక్తహీనత నివారణకు నూతన పద్ధతి

దేశ ప్రజలలో అధికశాతం రక్తహీనతకు గురి అవుతున్నారు. కాబట్టి రక్తహీనత నివారణకు మనం మామూలుగా తీసుకొనే ఉప్పులో ఇనుమును కలిపే శాస్త్రీయ పద్ధతిని జాతీయ పోషకాహార సంస్థ వారు కనుగొన్నారు. మామూలు ఉప్పు బదులుగా కొత్తగా తయారుచేసిన ఇనుము కలిపిన ఉప్పును రోజూ వంటలో వాడడం ద్వారా ఇనుము లోపం వలన వచ్చే రక్త హీనతను నివారించవచ్చును. ఈ ఇనుము కలిపిన ఉప్పు ప్రస్తుతం కొన్ని పట్టణ ప్రాంతాల్లో లభ్యం అవుతోంది.

రక్తహీనతను అశ్రద్ధ చేయకండి. అది నీరసానికి బలహీనతకు మాత్రమే దారితీయదు. ప్రాణాహానిని కూడా కల్గించవచ్చు. రక్తహీనతను దరిచేరనీయకండి. ఇనుము పుష్కలంగా ఉన్న ఆహార పదార్థాలు రోజూ తీసుకోండి. రక్తహీనత ఉన్నవారు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను క్రమం తప్పకుండా వందరోజులు తీసుకోండి. మీ గ్రామ ప్రభుత్వ ఆరోగ్య సిబ్బందిని గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాని, ప్రభుత్వ ఆసుపత్రిలోగాని సంప్రదించి దీనిని నివారించే పద్ధతుల వివరాలను విపులంగా తెలుసుకొని పాటించండి.

ఎముకలు విరిగితే సరైన చికిత్స అవసరం

ప్రముఖ కీళ్లు, ఎముకలు, మోకాళ్లు శస్త్ర వైద్య నిపుణులు డాక్టర్ మొగలి కాశీ విశ్వనాథం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఏదైనా ప్రమాదంలో ఎముకలు విరిగినప్పుడు జాగ్రత్తలు తీసుకుని నిపుణులయిన వైద్యులతో సరైన చికిత్స చేయించుకోవాలని, లేకుంటే జీవితాంతం అనేక ఇబ్బదులను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రముఖ కీళ్లు, ఎముకలు, మోకాళ్ల శస్త్ర వైద్య నిపుణులు డాక్టర్ మొగలి కాశీ విశ్వనాథం అన్నారు. కీళ్లు, మోకాళ్ల నొప్పులు వచ్చినపుడు ప్రాథమిక దశలోనే వైద్యులను సంప్రదించి సరైన వైద్యం పొందాలని ఆయన పేర్కొన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలను వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు లేదా ఎత్తైన ప్రదేశం నుంచి కింద పడినప్పుడు ఎముకలు విరిగిపోతుంటాయి. ఎక్కువగా చేతులు, కాళ్ల ఎముకలు విరుగుతాయి. ఇలా ఏ కారణం చేతనైనా ఎముకలు విరగడాన్ని ఎముక విరుపు అంటారు. అయితే కొన్నిసార్లు ఏ కారణం లేకుండానే ఎముకలు బలహీనంగా ఉన్నా విరగవచ్చును. ఆస్టియోపోరోసిస్, కాన్సర్ దీనికి ఉదాహరణలు అని ఆయన చెప్పారు.

ఎముక విరుపులోని ఏయే రకాలుగా ఉంటాయి..

సామాన్య ఎముక విరుపు : ఈ రకమైన విరుపులో ఎముక పూర్తిగా లేదా కొంత భాగం విరగవచ్చు. విరిగిన చోట ఎలాంటి గాయం కనిపించదు. దీనినే మూసివున్న ఎముక విరుపు అని కూడా అంటారు.

చాలాచోట్ల ఎముక విరుపు : ఇందులో ఎముక విరిగిన దగ్గర కొన్ని ముక్కలుగా అయి, దానితో పాటు ఆ ప్రదేశంలో గాయం కనిపిస్తుంది. విరిగిన ఎముక కొనలు చర్మాన్ని చీల్చుకొని బయటకు వస్తాయి. జరిగిన రక్తస్రావం బయటకు తెలుస్తుంది.

జటిలమైన ఎముక విరుపు : ఈ రకమైన విరుపులో ఎముక విరగడంతో పాటు ముఖ్య అవయవాలైన కాలేయం, మెదడు, పేగులు మొదలైన భాగాలు దెబ్బతింటాయి.

లేత ఎముక విరుపు: ఇందులో ఎముకకు ఒకవైపు భాగం మాత్రమే విరిగి ఎముక వంగుతుంది. ఇది లేతగా ఉండే చిన్నపిల్లలలో కనిపిస్తుంది.

ఎముక విరుపు ఎలా గుర్తిస్తారు..

ఎముక విరిగిన చోట నొప్పిగా ఉంటుంది. ఒత్తిడిని ఏ మాత్రం భరించలేదు. విరిగిన చోట చుట్టూ వాపు ఉంటుంది. విరిగిన శరీర భాగాన్ని మామూలుగా కదల్చలేరు. విరిగిన చోట విరిగిన లేదా రాసుకున్న శబ్దం వస్తుంది లేదా తెలుస్తుంది. చెయ్యి లేదా కాలు వంకరపోవచ్చును. దీనికి కారణం ఎముక విరిగినప్పుడు దానికి అంటిపెట్టుకొని ఉన్న కండరాలు సంకోచించి, విరిగిన ఎముకల కొనలను ఒక దానిపై మరొకటి వచ్చేలా లాగుతాయి. దానితో ఆ భాగం పొట్టిగా అవుతుంది.

ఎలా నిర్ధారణ చేస్తారు...

ఎముక విరుపును కొన్ని ఎక్స్ రే చిత్రపటాలను చూసి నిర్ధారిస్తారు. దీని గురించి విరిగిన శరీర భాగాన్ని నిర్దిష్టమైన విధంగా ఉంచి రెండు కంటే ఎక్కువ కోణాల నుండి చిత్రపటాల్ని తీయవలసి ఉంటుంది.

ఎముకలు విరిగినపుడు ప్రథమ చికిత్స ఎలా చేయాలి..

ప్రమాదం జరిగి రక్తస్రావం జరుగుతున్నప్పుడు గాయాన్ని శుభ్రపరచి రక్తస్రావాన్ని అరికట్టాలి. దెబ్బ తగిలిన భాగానికి కర్రబద్దలతో ఆధారం కల్పించాలి. జాగ్రత్తగా, గట్టిగా కట్టుకట్టాలి. విరిగిన ఎముక కదలకుండా కర్రబద్దలు ఉపయోగించి కట్టుకట్టాలి. రక్త ప్రసరణ ఆగిపోయేంత గట్టిగా కట్టకూడదు. ప్రమాదానికి గురైన వ్యక్తిని దగ్గరలోని వైద్యుని వద్దకు తీకుకొని వెళ్ళాలి.

వ్యాధుల గురించి చెప్పండి..

బోలు ఎముకల వ్యాధి : ఎముకలు గుల్లబారడాన్ని (ఆస్టియోపోరోసిస్) అడ్డుకునే టీకాను బ్రిటన్ శాస్త్రవేత్తలు తయారు చేశారు. ఆస్టియోపోరోసిస్ బాధితుల్లో ఎముకలు బలహీనమై, పెళుసుగా తయారవుతాయి. వీరిలో కొత్త ఎముక కణజాలం తయారవడానికన్నా ముందే పాత ఎముక త్వరత్వరగా క్షీణిస్తుంటుంది. ప్రస్తుతం ఈ ఎముక క్షీణతను నిలువరించటానికి మాత్రమే మందులు అందుబాటులో ఉన్నాయి. టీకా కొత్త ఎముక తయారయ్యే వేగాన్ని తగ్గించే స్క్లెరోస్టిన్ అనే ప్రోటీన్‌ను అడ్డుకుంటుంది.

ఎముకల క్యాన్సర్ : దీర్ఘకాలిక మనోవేదన ఉన్నవారిలో శరీరంలోని ఎముకలను బలహీనపరుస్తుంది. ఎముకల్లోని ఖనిజాల సాంద్రత తగ్గిపోవటం వల్ల ఇది జరుగుతుంది. ముసలితనం, అనువంశికంగా సంక్రమించడం, లైంగిక హార్మోన్లు తక్కువగా ఉండటం, కాల్షియం, విటమిన్ డి లోపం ,మానసిక ఆందోళన తదితర లక్షణాలున్నప్పుడు ఎముకల్లో ఖనిజాల సాంద్రత తక్కువగా ఉంటుంది.

గర్భిణులకు ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి

ప్రముఖ గైనకాలజిస్ట్ కె.అనిత

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

గర్భిణులందరూ ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ప్రముఖ గైనకాలజిస్ట్, డిప్యూటీ సివిల్ సర్జన్, కాకినాడ జిజిహెచ్ ఆర్ఎంఒ డాక్టర్ కె.అనిత అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మించాలన్నా, మహిళ హెల్తీగా ఉండాలన్నా చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గర్భిణులు ఆహారం తీసుకునే విషయంలో కొన్ని సూచనలు పాటించాలి. గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యానికి, బిడ్డ పెరుగుదలకు సరిపోయేంత ఆహారం కొంచెం కొంచెంగా ఎక్కువసార్లు తినాలి. కాల్షియం, ఇనుము అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలి. వీటితో పాటు పుల్లటి పండ్లు తీసుకోవాలి. పాలు, మాంసం, గుడ్లు, చేపలు, కొవ్వు పదార్థాలు ఎక్కువగా తీసుకోవటం మంచిదని సూచించారు. సరైన విశ్రాంతి తీసుకోవాలన్నారు. గర్భిణుల్లో ముఖ్యంగా రక్తహీనత సమస్య ఉంటుందని, దీని వల్ల బరువు తక్కువ ఉన్న బిడ్డలు పుట్టడం, తల్లికి అధిక రక్తస్రావం కావడం జరుగు తున్నారు. కాబట్టి ఇనుము ఎక్కువగా ఉన్న ఆహారం అంటే ఆకుకూరలు, బెల్లం, రాగులు, ఎండిన పండ్లు (కర్జూరం, ద్రాక్ష), నువ్వులు, చెరకురసం, ఉలవలు తీసుకోవాలి. రోజుకు ఒకటి చొప్పున ఐరన్ మాత్రలు తీసుకోవాలి. కొన్ని రకాల పండ్లు, ఆహార పదార్థాలు తినడం వల్ల సమస్యలు వస్తాయని గర్భిణుల్లో ఎక్కువ అపోహాలుంటాయి. కానీ ఎలాంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. బొప్పాయి తినడం వల్ల గర్భస్రావం అవుతుందనడం ఎంత మాత్రం నిజం కాదన్నారు. ఇందులో అధిక కేలరీలు ఉంటాయి. అందుకే తొందరగా జీర్ణం కాదు. కొబ్బరి నీళ్లు తాగడం అందరికీ మంచిది. ఇందులో ఎక్కువ మోతాదులో పొటాషియం, లవణాలు ఉంటాయి. ఎక్కువ కేలరీలు ఉండే మాసాహారం, గుడ్లు తినడం వల్ల ఎలాంటి నష్టమూ ఉండదని తెలిపారు. నారింజ, అనాస తినడం వల్ల వెంటనే జలుబు రాద న్నారు. అవి శీతాకాలంలోనో, చల్ల గా ఉన్న ప్పుడో తింటే జలుబు చేసే అవకాశం ఉం టుందని, బీట్ రూట్‌లో ఇను ము, బీటా కెరోటిన్లు, క్యారెట్ కన్నా ఎక్కువ మోతాదులో ఉంటాయన్నారు. అందువల్ల బీట్‌రూట్ కన్నా క్యారెట్ కొంత వరకూ మంచిదేనని చెప్పారు. అరటిపండు తినడం వల్ల పిల్లలు నల్లగా పుట్టరు. జున్ను తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. దీనిలో ఎక్కువగా కొవ్వు పదార్థాలు ఉంటాయి. అందువల్ల ఎక్కువ తింటే అజీర్ణం చేయవచ్చు అందుకే మిరియాలను కలుపుకొని తినాలని తెలిపారు.

పిహెచ్‌సిల్లో మెరుగైన వైద్య సేవలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రభుత్వం మెరుగైన సేవలందిస్తుంది. ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా ప్రజల ముంగిటికే వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నాం. క్షేత్ర స్థాయిలో ఉండటం వల్ల అనేక విషయాలు తెలుసు కుంటున్నాం. వారివారి జీవనశైలిని గమనిస్తున్నాం. జీవనశైలికి అనుగుణంగా వచ్చే రోగాలపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఎంఎల్‌హెచ్‌పిల ద్వారా క్షేత్రస్థాయిలో వైద్య సేవలందిస్తున్నాం. ఈ సందర్భంగా ప్రజలకు సేవలందిస్తున్న వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

- డాక్టర్ సునీల్, వైద్యాధికారి, వీరవల్లిపాలెం.

పిహెచ్‌సిల్లో మెరుగైన వైద్య సేవలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యామిలీ ప్లానింగ్ శస్త్రచికిత్సలు అందిస్తున్నాం. చిన్న చిన్న కణితులకు సైతం మైనర్ సర్జరీలు అందిస్తున్నాం. పాము కాటు, కుక్క కాటు బాధితుల కోసం 24 గంటలూ చికిత్స అందించేందుకు కృషి చేస్తున్నాం. నిత్యం 50 నుంచి 60 లోపు రోగులకు వైద్యం చేస్తూ వారి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్నాం. డాక్టర్ డే సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కి శు భాకాంక్షలు.

- బి.మంగాదేవి, పిహెచ్‌సి వైద్యాధికారి, అయినవిల్లి

కీళ్ల సమస్యలు.. లక్షణాలు, కారణాలు

డాక్టర్ జి.సురేష్‌బాబు

పిఠాపురంలో స్థానిక పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేడ పైన ఉన్న ఎంఎస్ హాస్పిటల్ అధినేత, ఎముకలు, కీళ్లు, కీళ్లవాతం వైద్య నిపుణులు డాక్టర్ జి.సురేష్ బాబు డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

కీళ్ల వాతం కీళ్ల సమస్యలు ఏమిటి..

ఈ రోజుల్లో మోకాళ్ళు, కీళ్ల నొప్పులు చాలామంది ఎదుర్కొంటున్న సమస్య. ఒకప్పుడు వయసు పెరిగే కొద్దీ ఈ నొప్పులు వచ్చేవి. నేడు ఆధునిక జీవినశైలిలో మార్పులతో చిన్న వయసు వారు ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య ఉంటే లేస్తే కూర్చోలేరు, కూర్చుంటే లేవలేరు. కీళ్ల నొప్పుల సమస్య ఉన్నవారికి.. వర్షాకాలం మరింత బాధాకరంగా ఉంటుంది. చల్లని వాతావరణం కీళ్లపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. తేమ స్థాయిలు, వాతావరణ పీడనం, ఉష్ణోగ్రతలో ఆకస్మిక మార్పుల కారణంగా.. వర్షాలు ప్రారంభమైన వెంటనే చాలా మందికి కీళ్ల నొప్పులు బాధిస్తాయి. కండరాలు గట్టిపడటం వల్ల.. ఈ నొప్పులు ఎక్కువవుతాయి.

కీళ్ల నొప్పుల లక్షణాలు ఏమిటి..

నొప్పి ఒక జాయింటు నుంచి లేదా ఒక వేలు నుంచి ప్రారంభమై శరీరంలోని అన్ని జాయింట్లకు విస్తరిస్తుంది. ఆర్థ్రైటిస్‌లో కనిపించే ప్రధాన లక్షణం జాయింటుల్లో నొప్పి. కొన్నిరకాల ఆర్థ్రైటిస్‌ల వల్ల అవయవాలపై ప్రభావం పడుతుంది. జాయింటుల్లో నొప్పి, వాపు, కీళ్లు బిగుసుకుపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి ఈ వ్యాధి అనేక రూపాల్లో రావచ్చు. అవి అస్టియో ఆర్థ్రైటిస్, రుమటాయిడ్ ఆర్థ్రైటిస్, గౌట్, సూడోగౌట్, సొరియాటిక్ ఆర్థ్రైటిస్, అంకైలోజింగ్ స్పాండిలైటిస్, జువెనైల్ ఆర్థ్రైటిస్.

దీనికి కారణాలు ఏమిటి..

వయసు పైబడిన కొద్దీ కీళ్లు అరిగి నొప్పులు వస్తాయి. బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్, వైరస్ ఇన్‌ఫెక్షన్, జీవక్రియ లోపం, శరీరంలో తయారయ్యే రసాయనాల అసమతుల్యత, హార్మోన్స్ అసమతుల్యత, థైరాయిడ్ ప్రభావం, సొరియాసిస్‌తో వచ్చే నొప్పులు, శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థ శక్తి తగ్గడం, సైనోవియల్ అనే ద్రవంలో తేడాలు ఏర్పడటం, అధిక బరువు, ప్రమాదాలు, ఎక్కువసేపు కూర్చోవడం లేదా నిలబడటం, ఆహార విధానంలో మార్పులు కీళ్లనొప్పులకు ప్రధాన కారణాలు. పురుషులతో పోల్చితే స్త్రీలలో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. ఏ వయసులో వారికైనా ఇది రావచ్చు. 40 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సున్న వారిలో ఎక్కువగా కనిపిస్తుంది. గాయాలు తగిలినపుడు లిగమెంట్, కార్టిలేజ్ దెబ్బతినడం వల్ల తీవ్రమైన నొప్పి రావచ్చు. జాయింటుల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్లు ఆర్థ్రైటిస్‌కు దారితీయవచ్చు. ఆర్థ్రైటిస్‌కు మరో ప్రధాన కారణం స్థూలకాయం. డిస్‌లొకేషన్, సికిల్ సెల్ డిసీజ్, బోన్ ట్యూమర్స్, బ్లీడింగ్ డిజార్డర్స్ వంటివి కూడా కారణమవుతుంటాయి.

కీళ్లవాతం(గౌట్) రావడానికి శరీరంలో యూరిక్ యాసిడ్ లెవెల్స్ పెరిగిపోవడం ప్రధాన కారణం. శరీర కణజాలాల్లో యూరిక్ యాసిడ్ పెరిగిపోవడంతో తీవ్రమైన కీళ్లనొప్పులు మొదలవుతాయి. ముఖ్యంగా జాయింట్స్ దగ్గర చిన్న స్ఫటికాల మాదిరిగా యూరిక్ యాసిడ్ పేరుకుపోతూ ఉంటుంది. ఎప్పుడైతే ఆది పేరుకుపోతుందో జాయింట్‌లో నొప్పి, వాపు ప్రారంభమవుతుంది. పెరుగుతున్న యూరిక్ యాసిడ్‌ను లెవెల్స్‌ను శరీరం బయటకు పంపించలేకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతుంది. కీళ్లవాతం ప్రభావం మొదట బొటన వేలు జాయింట్‌ల్లో కనిపిస్తుంది. చీలమండలు, కీళ్లు, మణికట్లు, చేతివేళ్లు, మోచేతి ప్రాంతాల్లో కూడా ప్రభావం ఉంటుంది.

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో మెరుగైన వైద్యం

గ్రామీణ ప్రాంతాల్లో రోగులకు ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. అంబాజీపేట పిహెచ్‌సి పరిధిలో గ్రామాల్లో క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నాం. ఇంటింటికీ వెళ్లి రోగులను పరీక్షించడం ద్వారా అనేక విషయాలు తెలుసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తూ వారిలో చైతన్యం తీసుకొస్తున్నాం. వైద్య వృత్తి ద్వారా ప్రజలకు సేవలు అందించడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా వైద్యులకు ఆరోగ్య సిబ్బందికి శుభాకాంక్షలు.

- వి.గౌతమి, పిహెచ్‌సి వైద్యాధికారి, అంబాజీపేట

జీవన విధానంలో మార్పు రావాలి

మానవ జీవితకాలం పెరగాలంటే జీవన విధానంలో మార్పు రావాలి. వ్యక్తిగత పరిసరాల పరిశు భ్రత, కాలుష్య నియంత్రణ, మరుగుదొడ్ల వినియోగం, స్వచ్ఛభారత్, ఇలాంటి అంశాలపై ప్రతి ఒక్కరూ కాస్త శ్రద్ధ పెడితే ఆరోగ్యకరమైన జీవితం గడపొచ్చు. ముఖ్యంగా మహిళలకు రొమ్ము కేన్సర్, గర్భస్థ కేన్సర్‌పై అవగాహన కల్పిస్తున్నాం. గర్భిణులకు, బాలింతలకు అవసరమైన పోషకాహారంతో పాటు వైద్య సేవలు అందించి మాతా, శిశుమరణాలు తగ్గేలా కృషి చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వైద్యపరంగా సూచనలు, సలహాలు వివరిస్తున్నాం.

- ఎం.స్పందన, పిహెచ్‌సి వైద్యాధికారి, లూటుకుర్రు